# ప్రవర్తనా నియమావళి









BRAND SAFWAY®

At Work For You™

# ప్రెసిడెంట్ మరియు CEO నుండి సందేశం





## BrandSafway బృంద సభ్యులు:

మా గ్లోబల్ టీంలోని భిన్నత్వం, చేర్చుకునే సంస్కృతి మరియు నిష్పాక్షికత మరియు న్యాయవర్తన విషయంలో మా సంస్థకున్నమంచి పేరు గురించి మేమెంతో గర్విస్తున్నాము. Brand Industrial Services, Inc. కు చెందిన ఒక ఉద్యోగిగా మరియు దాని సబ్సిడరీగా ("BrandSafway"), మా ఘనతను నిర్వహిస్తూ ప్రోది చేయడంలో నిష్పక్షపాతమైన మరియు చేర్చుకునే సంస్కృతిని సృష్టించడంలో మరియు పరిశ్రమలోని సాధ్యమయ్యే అత్యంత ఉన్నత ప్రమాణాలకు పెద్దపీట వేయడంలో మాకు మీ సహకారం అవసరం.

మనం నివసించే మరియు పనిచేసే అనుబంధ పారదర్శక ప్రపంచంలో మా వినియోగదారులు, సహోద్యోగులు మరియు సమాజాలపై ఉండే అంచనాలు నానాటికీ అధికమవుతున్నాయి. ఈ ప్రవర్తన నియమావళిని, అందులో ఉన్నవాటిని జాగ్రత్తగా చదివి అర్థం చేసుకొని దాని సూత్రాలను మీరు చేసే ప్రతిదానిలో అన్వయించడం ద్వారా ఈ అంచనాలు అందుకోవడానికి దయచేసి మాకు సహాయపడండి. నిష్పాక్షిక సంస్కృతిని ఏర్పరచడానికి మరియు న్యాయవర్తన విషయంలో మాకున్న ఘనతను చాటిచెప్పడంలో అందరము సంఘటితంగా పనిచేయడం ద్వారా, కొత్త వినియోగదారులను ఆకర్షించడం, ప్రస్తుతమున్న వినియోగదారులను నిలుపుకోవడం మరియు పరిశ్రమలో మన సంస్థను ప్రాధాన్యతనీయతగ్గ మరియు అందరికీ పనిచేయడానికి ఒక గొప్ప ప్రదేశంగా రూపుదిద్దటం వంటివి చేస్తాము.

BrandSafway కు చెందిన ఉద్యోగులు మరియు మాకు ప్రాతినిధ్యం చేసే తృతీయ పక్షాలకు అందరికీ మా ఈ ప్రవర్తన నియమావళి వర్తిస్తుంది, ఇది మన సంస్కృతిని కాపాడటానికి, న్యాయవర్తనతో స్థిరంగా సరియైన పనిని చేయడంలో మీకు మరియు మా గ్లోబల్ టీంలో ఉండే ప్రతి ఒక్కరికీ సహాయపడేలామార్గదర్శకాలను అందించడానికి వృద్ధి చేయబడింది. మీరెప్పుడైనా ఏమి చేయాలో లేదా ఎలా స్పందించాలో పాలుపోని పరిస్థితిలో ఉంటే, ఏదైనా ప్రవర్తన నియమావళి ఉల్లంఘన జరిగినట్లు అనిపిస్తే లేదా సమ్మతి గురించి ఏదైనా ప్రశ్న ఉంటే, మీ సహాయానికై మేము ఉన్నామని దయచేసి గుర్తుంచుకోండి. సరియైన పని చేయడంలో మీకు సహాయం చేయడానికి, మద్దతుగా నిలవడానికి మేము సిద్ధంగా ఉన్నాము.

దయచేసి గొంతు విప్పండి, మీ ఆందోళనలు పంచుకోండి మరియు ఏవైనా ఉల్లంఘనలను నివేదించండి. అరమరికలు లేని నిజాయితీతో కూడిన సమాచారం ఒక మినహాయింపుగా కాక ఒక అంచనాగా ఉండే వాతావరణాన్ని కలిగించడానికి మేము కట్టుబడి ఉన్నాం.  మీరు మీ సూపర్ వైజర్, మేనేజర్ లేదా హ్యూమన్ రిసోర్స్ ప్రతినిధితో వ్యవహరించేటప్పుడు వారిని ఏ ఇబ్బందులు లేకుండా సంప్రదించగలగాలని కోరుకుంటున్నాం. దీనికి అదనంగా, అందుబాటులో ఉన్న చోట, న్యాయవర్తన గురించిన ఆందోళనలు లేదా సమస్యలను లేవనెత్తడానికి BrandSafway ఎథిక్స్‌పాయింట్ హాట్‌లైన్ ("Hotline") ఒక గోప్యమైన విధానాన్ని అందిస్తుంది.

మా ప్రవర్తన నియమావళిని చదివి అర్థం చేసుకోవడానికి సమయం తీసుకున్నందుకు, BrandSafway విలువల పట్ల మీకున్న నిబద్ధతకు మరియు మన పరిశ్రమలో అత్యున్నత ప్రమాణాలను కొనసాగిస్తున్నందుకు ధన్యవాదములు. మన పరిశ్రమలో ఒక నూతన చరిత్ర సృష్టించేవరకు మనం కలిసి పనిచేద్దాం!



**కార్ల్ ఫెసెండెన్**
ప్రెసిడెంట్ మరియు చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్
Brand Industrial Services, Inc.



# విషయ సూచిక


పరిచయం మరియు ఉద్దేశం
మీ నుండి ఏమి ఆశించబడుతుంది
BrandSafway లీడర్‌ల నుండి ఏమి ఆశించబడుతుంది
న్యాయవర్తనపై ఫిర్యాదు సమర్పించబడినప్పుడు ఏమి జరుగుతుంది, వ్యాపారాన్ని ఎలా నిర్వహించాలి — 07

చట్టాలు, నియమనిబంధనలు
సమాచారం ఎలా నివేదించబడుతుంది
సంస్థ ఆస్తి — 17

BrandSafway కమ్యూనిటీ
పర్యావరణం, ఆరోగ్యం మరియు భద్రత
ప్రజలకు వెల్లడించేవి
మాఫీలు మరియు ముగింపు — 23



# పరిచయం మరియు ఉద్దేశం

Brand Industrial Services, Inc. మరియు దాని అనుబంధ సంస్థలు ("BrandSafway") మేము చేసే అన్ని పనుల్లో నిజాయితీ, నిష్పాక్షిక వ్యవహారాలు, పరస్పర గౌరవం మరియు అత్యధిక నైతిక ప్రమాణాలను కలిగి ఉండటానికి కట్టుబడి ఉన్నాయి. ఈ న్యాయ ప్రవర్తన స్ఫూర్తిని ఆకళింపు చేసుకోవడంలో మాతో కలిసి సమ్మతి మరియు చేరికల విషయంలో మా సంస్కృతికి మద్దతుగా నిలవాలని కోరుతున్నాం.

మా చర్యలు మరియు BrandSafway తరపున పనిచేస్తున్న ప్రతి ఒక్కరి ప్రవర్తన ద్వారా మా ఘనత నిర్మించబడుతుంది. కాబట్టి, వినియోగదారులతో, సప్లయర్లతో, ప్రజలతో మరియు సహోద్యోగులతో మా సంబంధాలు ఎప్పుడూ అపనిందలకు తావు లేకుండా ఉండాలి. ఈ కారణంచే, ఇక్కడ తెలిపిన సూత్రాలు మీకు, BrandSafway తరపున పనిచేసే ప్రతి ఒక్కరికీ రెండవ స్వభావంగా పరిణమిస్తాయి.

వ్యాపార డిమాండ్లు, విజయ సాధనకై ఉండే ఒత్తిడితో సంబంధం లేకుండా, BrandSafway ప్రయోజనాల కోసం మీరు గానీ, ఏ ఇతర BrandSafway ఉద్యోగులు కానీ లేదా మా సంస్థ తరపున వ్యాపారం నిర్వహించే మరెవ్వరైనా కానీ వ్యక్తిగత న్యాయవర్తనలో రాజీపడాలని ఆశించడం జరుగదు. అలా ఎప్పుడైనా రాజీ పడటం జరిగితే అది మా ప్రయోజనాలను దెబ్బతీసేదిగా మాత్రమే ఉంటుంది.

నైతిక వ్యాపార ప్రవర్తనకు సంబంధించిన ప్రశ్నలు తలెత్తే ప్రతి సందర్భంలో వాటిని BrandSafway ప్రవర్తన నియమావళి పరిష్కరించదు మరియు పరిష్కరించలేదు. బదులుగా, ఇందులో తెలుపబడిన సూత్రాలు విస్తృత పరిధిలోని పరిస్థితుల కొరకు ఉద్దేశించినవి. ఈ ప్రవర్తన నియమావళిలో ప్రస్తావించని ఏదైనా పరిస్థితి తలెత్తితే లేదా మీ ప్రదేశంలో వర్తించే స్థానిక విధానాల గురించి మరింత సమాచారం తెలుసుకోవాలనుకుంటే, అందుకు దయచేసి మీ మేనేజర్‌ను, హ్యూమన్ రిసోర్స్ రిప్రజెంటేటివ్‌ను లేదా చీఫ్ కంప్లయన్స్ ఆఫీసర్‌ను సంప్రదించండి.

దయచేసి గమనించండి: ఈ ప్రవర్తన నియమావళిలో ఉన్నది లేదా దీనికి సంబంధించిన ఉత్తర ప్రత్యుత్తరాలు ఏదియూ ఒక ఉద్యోగ ఒప్పందాన్ని లేదా ఉద్యోగ కాల వ్యవధిని కానీ వ్యక్తం చేయవు.

## BRANDSAFWAY ప్రవర్తన నియమావళిని ఎవరు అనుసరించాలి?

BrandSafway మరియు దాని అనుబంధ సంస్థల కొరకు లేదా దాని తరపున పనిచేసే వ్యక్తులందరూ లేదా సంస్థలన్నీ వారి ప్రదేశం లేదా స్థానంతో సంబంధం లేకుండా తప్పనిసరిగా అనుసరించాల్సిన ప్రధాన సూత్రాలను BrandSafway ప్రవర్తనా నియమావళి తెలియజేస్తుంది. ఈ నియమావళికి లోబడి ఉండటం మా ఉద్యోగులలో ప్రతి ఒక్కరి బాధ్యత. BrandSafway కు ప్రాతినిధ్యం వహించే కన్సల్టంట్లు, ఏజంట్లు, సేల్స్ రిప్రజెంటేటివ్‌లు, డిస్ట్రిబ్యూటర్లు మరియు స్వతంత్ర కాంట్రాక్టర్లు వంటి తృతీయ పక్షాలు కూడా మా నియమావళికి మరియు మా సమ్మతి సంస్కృతికి అనుగుణంగా నడుచుకోవాలి.

BrandSafway యొక్క చీఫ్ కంప్లయన్స్ ఆఫీసర్ ఈ క్రింది వాటితో సహా ఈ ప్రవర్తనా నియమావళి ఆచరణలోనికి రావడానికి మరియు అమలు చేయబడటానికి బాధ్యత వహిస్తారు:

- అవసరమైన మేరకు మరియు స్థానిక చట్టాల ప్రకారం ప్రవర్తనా నియమావళికి అనుగుణంగా పాలన స్థిరంగా మరియు అనుకూలంగా నిర్వహించబడటాన్ని పర్యవేక్షించడం;
- నియమావళి ఉల్లంఘనలపై అందిన ఫిర్యాదుల విచారణలను నిర్వహించడం లేదా పర్యవేక్షించడం;
- అనుచిత ప్రవర్తనకు తగిన సమాధానాలను సమన్వయం చేస్తూ అట్టి ప్రవర్తన పునరావృతం కాకుండా చర్యలు చేపట్టడం;

- ఏవైనా అనుచిత ప్రవర్తన లేదా కోడ్ ఉల్లంఘనలకు పాల్పడితే సస్పెండ్ చేయడం ఉద్యోగం నుండి తొలగించడం వంటి ఇంకా ఎన్నో ఎటువంటి క్రమశిక్షణ చర్యలనైనా అవి చేపట్టబడి అమలు చేయబడేలా చూడటం
- నియమావళిలో ఉండే అంశాలపై ఏవైనా అవసరమైన మరియు ఆమోదించబడిన శిక్షణ కార్యక్రమలను సమన్వయం చేయడం; మరియు
- BrandSafway ప్రవర్తన నియమావళికి సంబంధించి ప్రశ్నలకు సమాధానం ఇవ్వడం మరియు ఉద్యోగులకు లేదా ఈ నియమావళి వర్తించే అట్టి తృతీయ పక్షాలకు మార్గదర్శకాలు ఇవ్వడం.

## BRANDSAFWAY ప్రవర్తన నియమావళి మరియు విధానాలు ఎక్కడ వర్తిస్తాయి

BrandSafway ప్రవర్తనా నియమావళి మరియు వర్తించే సంస్థ విధానాలు, BrandSafway వ్యాపారం నిర్వహించే ఏ ప్రదేశంలోనైనా, చట్టంచే అనుమతించబడిన మేరకు వర్తిస్తాయి. BrandSafway ప్రపంచమంతా తన వ్యాపారాలను నిర్వహిస్తుంది కావున, మా కార్యకలాపాలు అనేక భిన్న దేశాలు, ప్రభుత్వాలు మరియు ఏజన్సీల నిబంధనలకు లోబడి ఉంటాయి.

ఈ నియమావళికి అదనంగా, ప్రతి ఒక్కరూ తాము పనిచేసే లేదా వ్యాపారం నిర్వహించే దగ్గర స్థానిక చట్టాలను తెలుసుకుని వాటిని అనుసరించడం వారి బాధ్యత. స్థానిక చట్టాలే కాక, మీ స్థానిక వ్యాపారం మరియు చర్యలు, విదేశీ చట్టాలకు కూడా లోబడి ఉండవచ్చుననే విషయాన్ని మీరు తెలుసుకోవాలి. ఉదాహరణకు, BrandSafway ప్రపంచ వ్యాప్త కార్యకలాపాలు, యుఎస్ ఫారిన్ కరప్ట్ ప్రాక్టీసెస్ చట్టం మరియు యూఎస్ బ్రైబరీ చట్టానికి లోబడి ఉంటాయి.

మీ కార్యకలాపాలకు వర్తించే మనుగడలో ఉన్న చట్టాల గురించి మీకేవైనా ప్రశ్నలుంటే, మీరు BrandSafway చీఫ్ కంప్లయన్స్ ఆఫీసర్‌ను లేదా BrandSafway న్యాయ విభాగాన్ని సంప్రదించాలి.



# మీ నుండి ఏమి ఆశించబడింది?

BrandSafway ప్రవర్తన నియమావళిని అర్థం చేసుకుని ఆచరణలో పెట్టే ప్రతి BrandSafway ఉద్యోగిపై మా సమ్మతి సంస్కృతి మరియు నైతిక ప్రవర్తన ఆధారపడి ఉంటుంది. న్యాయవర్తన విషయంలో మాకున్న ఘనతను ఇనుమడింపజేయడంలో మీ పాత్ర ప్రాముఖ్యతను అర్థం చేసుకోవడం మరియు నిష్పాక్షికమైన చేరిక సంస్కృతిని ఏర్పరచడంలో మాకు తోడ్పడటం చాలా ముఖ్యం. ప్రతి BrandSafway ఉద్యోగి విషయంలో మేము వీటిని ఆశిస్తాం:

### I. మా నియమావళి మరియు విధానాలను అర్థం చేసుకొనుట:

- BRANDSAFWAY ప్రవర్తన నియమావళిని చదివి, అర్థం చేసుకుని అందుకు అనుగుణంగా ప్రవర్తించుట.
- అన్ని అవసరమైన నైతికాంశాలు మరియు అనుకూల శిక్షణ కార్యక్రమాలు.
- మీ విధులు, వ్యాపార యూనిట్ మరియు ప్రదేశానికి ప్రత్యేకంగా సంబంధించిన విధానాలు మరియు నిబంధనలను తెలుసుకోండి.
- ఈ ప్రవర్తనా నియమావళికి సంబంధించిన ఏ విషయంపై ఎటువంటి స్పష్టత కొరకైనా మీరు మీ మేనేజర్, హ్యూమన్ రిసోర్సెస్ రిప్రజెంటేటివ్ లేదా BrandSafway చీఫ్ కంప్లయన్స్ ఆఫీసర్‌ను సంప్రదించండి.

### II. న్యాయవర్తనతో స్పందించండి:

- మీ చర్యలకు నిజాయితీగా మరియు ఖచ్చితంగా జవాబుదారీగా ఉండండి.
- మరో వ్యక్తి మీకు సూచించినా మీ వ్యక్తిగత న్యాయవర్తన విషయంలో రాజీపడకండి. ఈ నియమావళిని ఉల్లంఘించడానికి మరెవరో నిర్దేశాల మేరకు పనిచేయడం అనేది ఒక సహేతుక కారణం కాబోదు.
- ఈ ప్రవర్తనా నియమావళిని లేదా నిబంధనను ఉల్లంఘించడానికి ఎప్పుడూ మరో వ్యక్తిని కోరవద్దు.
- ఈ నియమావళిని, వర్తించే సంస్థ విధానాలను, మీ విభాగం యొక్క నిర్దిష్ట విధానాలు మరియు నిబంధనలను అర్థం చేసుకుని అనుసరించండి.

### III. గొంతు విప్పండి:

- న్యాయవర్తనలపై ఆందోళనలు లేదా నైతిక ప్రవర్తనకు సంబంధించిన ప్రశ్నలు, వివక్ష లేదా వేధింపులు, ఈ నియమావళి మరియు వర్తించే చట్టాలు, నిబంధనలు మరియు మా విధానాల యొక్క అనుమానిత ఉల్లంఘనలపై గళం విప్పి దృష్టికి తీసుకురావడాన్ని BrandSafway బలంగా ప్రోత్సహిస్తుంది.
- న్యాయ ప్రవర్తనకు సంబంధించిన ఒక ఆందోళనను లేవనెత్తే లేదా పరిష్కరించడంలో సహాయపడే ఎవరికైనా విరుద్ధంగా ప్రతీకార చర్యలకు పాల్పడటాన్ని BrandSafway పూర్తిగా నిషేధిస్తుంది.
- మీరొక సమస్యను గురించి ఫిర్యాదు చేసిన తర్వాత మీరు ప్రతీకారానికి లేదా పక్షపాతానికి లోనవుతున్నట్లు మీకనిపిస్తే, దానిని కూడా మీరు న్యాయప్రవర్తనకు సంబంధించిన ఆందోళనలకు ఎలా ఫిర్యాదు చేస్తారో అదే విధంగా ఫిర్యాదు చేయాలి. ప్రతీకార ప్రవర్తనకు పాల్పడితే అది, సస్పెండ్ కావడం మరియు ఉద్యోగం నుండి తొలగించబడటం వంటి ఎటువంటి క్రమశిక్షణ చర్యలకైనా దారి తీయవచ్చు.
- మీ చిత్తశుద్ధిపై మీకున్న ఆందోళనలు లేవనెత్తడానికి అనేక పద్ధతులు ఉన్నాయి.
- మీకు బాగా అనుకూలంగా ఉన్న మరియు పరిస్థితికి తగిన మార్గాన్ని మరియు భాషను ఉపయోగించాలి. ఎక్కువ సందర్భాలలో మీకు వెంటనే పైన ఉండే సూపర్‌వైజర్ లేదా మేనేజర్ లేదా హ్యూమన్ రిసోర్సెస్ రిప్రజెంటేటివ్ న్యాయ ప్రవర్తనకు సంబంధించి మీకున్న సమస్యలను పరిష్కరించగలుగుతారు. అయితే ఇది కాక మీరు ఇంకా కొన్ని మార్గాలు కలిగి ఉన్నారు. ఫిర్యాదు చేయగలిగే ఇతర మార్గాల్లో తదుపరి స్థాయి యాజమాన్యం, కంపెనీ ఆడిటర్లు, చీఫ్ కంప్లయన్స్ ఆఫీసర్, మా బోర్డ్ డైరెక్టర్లు లేదా మా ఎథిక్స్‌పాయింట్ హాట్‌లైన్‌ఉన్నాయి. ఎథిక్స్‌పాయింట్ హాట్‌లైన్‌ద్వారా ఒక ఫిర్యాదును చేయడం ఎలా అనే దానిపై సమాచారం మీ పనిస్థలం వద్ద మీకు లభ్యమవుతుంది.

- మీ గోప్యతను మేము గౌరవిస్తాం, మరియు
- విచారణ జరిపే మరియు చిత్తశుద్ధి గురించి నివేదించబడిన ఏవైనా సమస్యలను పరిష్కరించడానికి అవసరం ఉన్న వ్యక్తులు మాత్రమే మీరందించే సమాచారాన్ని పొందగలుగుతారు. అవసరమైన మేరకు తప్ప, మీ గుర్తింపు లేదా వ్యక్తిగత వివరాలు సిబ్బందికి గానీ లేదా ఫిర్యాదును విచారణ జరపడానికి అధికారంగల వ్యక్తులకు తప్ప వేరే వారికి గానీ వెల్లడించడం జరగదు.
- చట్ట ప్రకారం లభ్యంగా ఉన్నప్పుడు మరియు అనుమతించబడినప్పుడు,
- మీరు ఎథిక్స్‌పాయింట్ హాట్‌లైన్ ద్వారా ఒక పూర్తి అనామిక ఫిర్యాదు చేయవచ్చు, కానీ ఇలా చేస్తే ఆ ఫిర్యాదును గురించి విచారణ నిర్వహించడం మాకు చాలా కష్టతరమవుతుంది.
- మేము మీరు అనామిక ఫిర్యాదు చేసినా మరియు మీ సంప్రదింపు వివరాలు అందించకపోయినా మీ విచారణ స్థితిని మీకు తెలుపలేకపోవచ్చు. న్యాయ ప్రవర్తనపై ఉండే ఆందోళనల గురించి చేసే అనామిక ఫిర్యాదులకు సంబంధించిన నియమాలు దేశాన్ని బట్టి మారుతుంటాయి. ఉదాహరణకు, ఆర్థికపరమైన అంశాలపై అంతర్గత నియంత్రణల ఉల్లంఘన, అకౌంటింగ్, బ్యాంకింగ్ మరియు అవినీతి వ్యతిరేకతపై అనామిక ఫిర్యాదులను అనేక దేశాలు నిషేధించాయి లేదా పరిమితం చేసాయి.
- దయచేసి తెలుసుకోండి. ఉద్దేశపూర్వకంగా తప్పుడు నేరం మోపడం లేదా తప్పుడు సమాచారాన్ని అందించడం సస్పెన్షన్, ఉద్యోగం నుండి తొలగింపు మరియు/లేదా వర్తించే చట్టాల ప్రకారం క్రిమినల్ మరియు/లేదా సివిల్ ప్రొసీడింగ్స్‌ప్రారంభించడం వంటి క్రమశిక్షణ చర్యలకు దారితీయవచ్చు.



# BrandSafway నాయకుల నుండి ఏమి ఆశించబడుతుంది

సమ్మతి సంస్కృతిని ఏర్పరుస్తూ న్యాయవర్తన స్ఫూర్తిని ఆకళింపు చేసుకోవడం అనేవి ప్రతి BrandSafway నాయకుడికి ఉండవలసిన ముఖ్య బాధ్యతలు. BrandSafway వద్ద నాయకత్వ హోదాలో ఉన్న అందరూ, మిగిలిన వారికి ఒక ఆదర్శంగా నిలుస్తూ అత్యున్నత నైతిక ప్రమాణాలను కలిగి ఉండటంలో మేము వారిపై ఆధారపడగలిగేలా ఉండాలి. ఒక అధికారి అయినా లేక డైరెక్టర్ అయినా లేక సూపర్‌వైజర్ అయినా లేక ఒక చిన్న టీంకు మేనేజర్ అయినా, BrandSafway కు సంబంధించిన ప్రతి లీడర్ ఈ క్రింది విధంగా ఉండాలని మేము ఆశిస్తున్నాము:

### I. ఒక ఆదర్శప్రాయమైన నాయకత్వం వహించాలి

- న్యాయ ప్రవర్తనతో మెలగడం అంటే ఏమిటి మరియు నియమావళి సూత్రాలకు, మా విధానాలు మరియు చట్టాలకు అనుగుణంగా మసలుకోవడం అంటే ఏమిటి అనే దానిని మీ చర్యలు మరియు ప్రవర్తన ద్వారా చూపించండి;
- క్రింది స్థాయి ఉద్యోగులను మూల్యీకరించేటప్పుడు సమ్మతి మరియు న్యాయప్రవర్తనను పరిగణలోనికి తీసుకోవాలి; మరియు
- వ్యాపార ఫలితాల కోసం చేసే ప్రయత్నంలో న్యాయ ప్రవర్తన స్ఫూర్తి లేదా నియమావళికి సమ్మతి, మా విధానాలు లేదా చట్టాల విషయంలో రాజీపడకూడదు.

### II. సమ్మతిను ప్రోత్సహించాలి

- ఈ నియమావళి ఉల్లంఘనలు తీవ్రంగా పరిగణించబడే మరియు ఉద్యోగులు తమకున్న సమస్యలను ఏ ప్రతీకార భయం లేకుండా ఫిర్యాదు చేయడానికి ప్రోత్సహించబడగలిగే ఒక వాతావరణాన్ని సృష్టించాలి;
- న్యాయప్రవర్తనపై ఉండే ఆందోళనలకు సంబంధించి ఉద్యోగులతో ఒక క్రియాశీలక సమాచార సంబంధాలను కొనసాగించాలి; మరియు
- ఈ నియమావళి మరియు మా విధానాలతో పాటు వాటిలో అమలుచేయబడే చేసుకునే ఏవైనా మార్పులకు అనుగుణంగా నడుచుకోవడం పట్ల మాకున్న అంచనాలను ఉద్యోగులకు చేరవేయాలి.

### III. ఉద్యోగుల ఆందోళనలకు స్పందించాలి

- ఉద్యోగుల ఆందోళలను గౌరవించాలి. వాటిని ముఖ్యమైనవిగా పరిగణించి తక్షణమే మరియు గోప్యంగా పరిష్కరించాలి.
- ఈ నియమావళి, మా విధానాలు లేదా చట్టాల ఉల్లంఘనలపై ఫిర్యాదులను ఉద్యోగులు తక్షణమే చేసేలా వారిని ప్రోత్సహించాలి.
- ఉల్లంఘన గురించి ఫిర్యాదును అందుకున్న లీడర్లు ఆ ఫిర్యాదును సరియైన విధానంలో అందించలేకపోతే అది తగినట్లుగా ఉండేలా చూసే బాధ్యత కలిగి ఉండాలి.
- విచారణ పూర్తికాగానే ఒక ఆమోదించబడిన క్రమశిక్షణ చర్యను తీసుకోవాలి.

### IV. జవాబుదారీతనం కలిగి ఉండాలి

- BrandSafway విధానాలకు అత్యధిక విలువనిస్తూ నైతిక ప్రవర్తనకు ప్రాచుర్యం కలిగించడంలో BrandSafway నాయకులు కీలక పాత్రను పోషిస్తారు. కొన్ని దేశాల్లో, తమ నిర్దేశాలలో నడుచుకునే ఉద్యోగులు ఈ నియమావళి, మా విధానాలు లేదా చట్టాన్ని ఉల్లంఘిస్తే BrandSafway నాయకులు బాధ్యత వహిస్తారు.

# న్యాయవర్తనపై ఫిర్యాదు సమర్పించబడినప్పుడు ఏమి జరుగుతుంది

I. దర్యాప్తులు

- ఈ నియమావళి యొక్క అనుమానిత ఉల్లంఘనలతో సహా న్యాయ ప్రవర్తనపై వచ్చిన అన్ని ఫిర్యాదులపై తక్షణమే దర్యాప్తు చేపట్టడానికి మేము కట్టుబడి ఉన్నాం. దర్యాప్తులు నిష్పక్షపాతంగా మరియు సఫలీకృతంగా ఉండాలంటే జోక్యం కలిగి ఉన్న అందరి నుండి సహకారం మరియు గోప్యత అందాలి. మీరు ఒక దర్యాప్తులో భాగమైతే లేదా ఏదైనా దర్యాప్తు విషయంలో ప్రశ్నించబడితే, మేము మీ నిజాయితీ, న్యాయ ప్రవర్తన మరియు గోప్యత విషయంలో మేము మీ పట్ల పూర్తి విశ్వాసం కలిగి ఉండేలా మీరు వ్యవహరించాలి.

- చీఫ్ కంప్లయన్స్ ఆఫీసర్ పాత్ర – న్యాయ ప్రవర్తనకు సంబంధించిన సమస్యలను పరిష్కరించడంలో చీఫ్ కంప్లయన్స్ ఆఫీసర్ బాధ్యత కలిగి ఉంటారు మరియు వీరు దర్యాప్తుకు సంబంధించిన కొన్ని పనులను ఇతరులకు కేటాయించవచ్చు. దర్యాప్తులకు సంబంధించిన సమాచారం గోప్యంగా ఉంచబడుతుంది. చట్ట ప్రకారం అవసరమైనప్పుడు, BrandSafway న్యాయ బృందం సలహా మేరకు లేదా వేరే విధంగా తగినట్లు, దర్యాప్తులో ఉన్న విషయాన్ని వెలుపలి అధికారులకు లేదా BrandSafway లో అట్టి సమాచారం అవసరమున్న వారికి నివేదించి సంబంధిత సమాచారాన్ని వారికి అందించవచ్చు. చీఫ్ కంప్లయన్స్ ఆఫీసర్, దర్యాప్తుల పురోగతి మరియు వర్తించే ధోరణిలను ఎప్పటికప్పుడు బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ల ఆడిట్ కమిటీకి నివేదించాల్సిన అవసరం కూడా ఉంది.

- మా ఉద్యోగుల పాత్ర -- ఈ కోడ్ ప్రభావవంతంగా అమలవ్వడానికి ఉద్యోగుల సహకారం మరియు దర్యాప్తుల గోప్యత చాలా ఆవశ్యకం. ఏదైనా న్యాయప్రవర్తనకు సంబంధించిన సమస్య వచ్చినప్పుడు అట్టి దర్యాప్తులో ఉద్యోగులందరు సహకరించాలని మరియు దర్యాప్తు యొక్క గోప్యతను నిర్వహించాలని ఆశించబడుతుంది.

II. ఈ నియమావళి ఉల్లంఘనకు విధించబడే జరిమానాలు

మేము ఈ నియమావళిని చాలా తీవ్రంగా పరిగణిస్తాం. నియమావళి ఉల్లంఘన, స్థానిక చట్టాలకు లోబడి సస్పెన్షన్ మరియు ఉద్యోగం నుండి తొలగింపు మరియు/లేదా వర్తించే చట్టాల ప్రకారం తగిన క్రిమినల్ మరియు/లేదా సివిల్ ప్రొసీడింగ్స్ ప్రారంభించడం వంటి క్రమశిక్షణ చర్యలకు దారితీయవచ్చు.

తగిన చోట మరియు తగిన సందర్భంలో, నియమావళి ఉల్లంఘనలు, దర్యాప్తు, విచారణ లేదా పునరుద్ధరణ కొరకు సంబంధిత అధికారులకు రిఫర్ చేయబడవచ్చు. స్థానిక చట్టాలకు లోబడి, ఈ క్రింది వంటి నియమావళి ఉల్లంఘనలకు BrandSafway ఉద్యోగులు కూడా క్రమశిక్షణ చర్యలకు లోనవుతారు:

- ఈ నియమావళి ఉల్లంఘనను అనుమతించడం లేదా పాల్పడటం;
- దర్యాప్తు సమయంలో ఉద్దేశపూర్వకంగా ఒక సమాచారాన్ని దాచిపెట్టడం లేదా తప్పుడు లేదా తప్పుదోవపట్టించే సమాచారాన్ని అందించడం;
- క్రింది స్థాయి ఉద్యోగులను తగినవిధంగా పర్యవేక్షించకపోవడం వలన చోటు చేసుకునే ఉల్లంఘనలు; మరియు
- న్యాయవర్తనకు సంబంధించిన ఆందోళనను లేవనెత్తే వారికి విరుద్ధంగా ప్రతీకార చర్యలకు లేదా ప్రత్యుపకారానికి పాల్పడటం.



# వ్యాపారం
# ఎలా నిర్వహించబడాలి

మేము వ్యాపారాన్ని ఎలా నడుపుతున్నామనేదే ఒక సంస్థగా మేమెవరమనే దానిని ప్రతిబింబిస్తుంది. మేము ఎప్పుడూ BrandSafway వినియోగదారులు, సప్లయర్లు, పోటీదారులతో నిజాయితీతో, నిష్పక్షపాతంతో మరియు చిత్తశుద్ధితో వ్యవహరించాలి. BrandSafway ప్రతినిధిగా వ్యవహరించేటప్పుడు అనధికారిక మార్పులు చేయడం, సాక్ష్యాలను దాచిపెట్టడం, ప్రాధాన్యత కలిగిన సమాచారం పట్ల దూషణలకు పాల్పడటం, వస్తురూప వాస్తవాలను మార్చి చూపడం, లేదా ఏదైనా అనుచిత వ్యవహారాలు ఇతరుల పట్ల ఆధిపత్యం ప్రదర్శించడానికి ఉపయోగించబడకపోవచ్చు.

### I. సామాజిక బాధ్యత

ఒక కార్పోరేట్ పౌరసత్వ సంస్థగా తన పాత్రను BrandSafway విశ్వసిస్తుంది మరియు, ప్రాథమిక మానవ హక్కుల పట్ల తన మద్దతును మరియు చట్ట వ్యతిరేక వివక్షను కనబర్చడం మరియు మనుష్యుల రవాణా వంటి మానవ హక్కులను దూషణపాలు చేసే వ్యాపార విధానాలను అరికట్టడంలో తన నిబద్ధతను వ్యక్తపరుస్తుంది. అంటే ఉద్యోగుల సంక్షేమం, పర్యావరణం, భద్రత మరియు ఆరోగ్యం, మరియు స్థానిక సమాజాల పట్ల మా కార్యకలాపాల సంభావ్య ప్రభావం వంటి అంశాలను జాగ్రత్తగా నిర్వహిస్తుందని దీనర్థం.

తమ ఉద్యోగుల పనిపై ప్రభావం పడనంత వరకు, తమ ఉద్యోగులు స్థానికంగా వారుండే ప్రదేశంలో సహాయ కార్యక్రమాలు లేదా రాజకీయ జోక్యాలు వంటి కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనడాన్ని BrandSafway ప్రోత్సహిస్తుంది, అయితే BrandSafway కు తమ ఉద్యోగులు ఇలా ఉండాల్సిన ఖచ్చితమైన అవసరం లేదు. అయితే, ఏ ఉద్యోగీ తమ స్థానిక సమాజంలో చురుకుగా ఉంటూ తమ సమయాన్ని లేదా డబ్బును సహాయ కార్యక్రమాలు లేదా రాజకీయ కార్యక్రమాల కోసం వెచ్చించాలని ఒత్తిడి చేయబడకూడదు.

BrandSafway నిధులతో చేసే యొక్క సహాయ లేదా రాజకీయ కార్యక్రమాలు కేవలం సంస్థ యొక్క వర్తించే విధానాలకు అనుగుణంగా మాత్రమే చేయాలి.

### II. కాంట్రాక్టర్లు మరియు సప్లయర్లతో వ్యవహరించుట

మార్కెట్ ప్రదేశంలో BrandSafway వ్యవహారాలు పక్షపాత ధోరణి లేదా అసంబద్ధ పలుకుబడులచే కలుషితం కాకూడదు. కాంట్రాక్టర్లు మరియు సప్లయర్లు స్పష్టమైన మరియు అభివ్యక్తమైన ప్రమాణాల ఆధారంగా మాత్రమే ఎంపిక చేయబడతారు. సంబంధిత పరిగణనాంశాలలో ధర, ఉత్పత్తి మరియు సేవా నాణ్యత, డెలివరీ షెడ్యూలు, నైతిక ప్రవర్తన విషయంలో ఉన్న పేరు మరియు అత్యధిక స్థాయి ఆరోగ్య, భద్రత మరియు పర్యావరణ ప్రమాణాలు ఉన్నాయి.
తన కాంట్రాక్టర్లు, సప్లయర్లు, ఏంజెంట్లు మరియు ప్రతినిధులు ఈ నియమావళికి, వర్తించే చట్టాలకు మరియు ఇతర సంబంధిత BrandSafway విధానాలకు అనుగుణంగా ఉంటారని BrandSafway ఆశిస్తుంది.

### III. అసంబద్ధ చెల్లింపులు, అవినీతి మరియు లంచం

ఏదైనా పరిస్థితిని తమకు అనుకూలంగా మలచుకోవడానికి లంచాలు, సదుపాయాలు కలిగించే చెల్లింపులు, లేదా న్యాయ వ్యతిరేక గ్రాట్యుటీలు  లేదా బహుమానాలు వంటి అసంబద్ధ చెల్లింపులు ఎట్టి పరిస్థితుల్లో అంగీకారయోగ్యం కావు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న అన్ని దేశాల్లోని ప్రభుత్వ మరియు ప్రైవేటు రంగాలలోని అన్ని వ్యాపార వ్యవహారాల్లో, అసంబద్ధ చెల్లింపులను BrandSafway బహిరంగంగా నిషేధిస్తుంది. స్థానిక న్యాయపరిధిలో చేసే కొన్ని చెల్లింపులు న్యాయబద్ధమైనవా లేదా సాంప్రదాయకమైనవా అనే దానితో సంబంధం లేకుండా తరచూ సాధారణంగా ప్రభుత్వ ఏజన్సీలతో లావాదేవీలకు వీలు కలిగించడానికి చేసే "సదుపాయం కలిగించే చెల్లింపులు" అసంబద్ధ చెల్లింపుల్లోఉంటాయి.

లబ్ధి పొందే వారికి ఇట్టి చెల్లింపులను నియంత్రించే ఏవైనా విధానాలు ఉంటే తప్ప BrandSafway వ్యాపారానికి ప్రత్యక్షంగా ఉపకరించే సహేతుకంగా మరియు పరిమితంగా ఇచ్చే బహుమానాలకు, వ్యాపార వినోదం మరియు కస్టమర్ ట్రావెల్ మరియు జీవన వ్యయాలు మరియు అసంబద్ధ చెల్లింపులకు మధ్య గందరగోళానికి గురికాకూడదు. నియమావళికి మరియు ప్రయాణ

మరియు వినోద విధానం లేదా వ్యాపార వ్యయాల భర్తీ విధానం వంటి ఏవైనా సంస్థ, వ్యాపార లేదా స్థానిక విధానాలకు లోబడి ఈ విషయాలు అంగీకారయోగ్యంగా ఉంటాయి. వ్యాపారాన్ని పొందటం కొరకు వ్యక్తిగతంగా ఆకర్షించే విషయాలను అందించడం లేదా ఏర్పాటుచేయడం కఠినంగా నిషేధించబడిందని గుర్తుంచుకోండి.

సేవలకు ప్రతిగా టిప్పులు లేదా కృతజ్ఞతగా ఇచ్చే బహుమానాలు చట్టపరమైన మరియు స్థానిక విధానాలకు అనుగుణంగా ఉండాలి; అయితే మీరు వాటిని సందర్భంలో ఇస్తున్నారు అనే దానిపై జాగ్రత్తగా వ్యవహరించాలి, అవి లంచాలుగా భావించేలా ఉండకూడదు. చెల్లించే సొమ్ము లేదా చెల్లింపు విధానం లంచం ఇస్తున్నట్లు అనిపించే విధంగా ఉంటే ఫీజు లేదా కమీషన్లు చెల్లించకూడదు. చెల్లింపులన్నీ ఖచ్చితంగా మరియు స్పష్టంగా BrandSafway పుస్తకాలలో నమోదు చేయబడాలి. మీకు అస్పష్టంగా అనిపించే పరిస్థితులలో ఏవైనా చెల్లింపు అభ్యర్థించబడితే, మీరు మేనేజర్ లేదా చీఫ్ కంప్లయన్స్ ఆఫీసర్ నుండి మార్గదర్శకత్వం కోరాలి.

ఉద్యోగం కొరకు పరిగణలోనికి తీసుకుంటున్నందుకు, ఉద్యోగం ఇస్తున్నందుకు, ప్రమోషన్ ఇస్తున్నందుకు బదిలీ చేస్తున్నందుకు లేదా ఉద్యోగాన్ని కొనసాగిస్తున్నందుకు ప్రతిగా BrandSafway మీ నుండి ఎప్పుడూ ఏ రకమైన ఫీజు లేదా సహాయాన్ని కోరదు. ఉద్యోగం కొరకు పరిగణిస్తున్నందుకు ప్రతిగా అట్టి ఫీజు లేదా ప్రత్యేక సహాయాన్ని ఎవరైనా కోరితే అది నియమావళి ఉల్లంఘనగా పరిగణించబడుతుంది మరియు దీనిని నియమావళి ఉల్లంఘనగా ఫిర్యాదు చేయాలి.

## IV. ప్రయోజన వైరుధ్యత

BrandSafway ఉద్యోగులు తమ వ్యక్తిగత మరియు ఇతర వ్యక్తిగత కార్యకలాపాలు BrandSafway పట్ల తమ బాధ్యతలతో విభేదించకుండా జాగ్రత్త వహించాలి. ప్రతి BrandSafway ఉద్యోగి ప్రయోజన విరుద్ధ కార్యకలాపాలను లేదా ప్రయోజన వైరుధ్యతకు కారణమయ్యే కార్యకలాపాలను నివారించే బాధ్యతను కలిగి ఉన్నారు.

ఒక వ్యక్తి యొక్క వ్యక్తిగత ప్రయోజనాలు ఏ విధంగానైనా BrandSafway ప్రయోజనాలకు విరుద్ధంగా ఉన్న సందర్భంలో "ప్రయోజన వైరుధ్యత" చోటుచేసుకుంటుంది. ఒక ఉద్యోగి, అధికారి లేదా డైరెక్టర్ అతడి లేదా ఆమె పనియొక్క ఉద్దేశం మరియు ప్రభావవం16తమైన ప్రదర్శనకు విరుద్ధంగా చర్యలు తీసుకున్నప్పుడు లేదా ప్రయోజనాలను కలిగి ఉన్నప్పుడు, ప్రయోజన వైరుధ్యత తలెత్తుతుంది. సంభావ్య ప్రయోజన వైరుధ్యతలలో ఈ క్రింది వంటివి ఉంటాయి:

- మీకు వ్యక్తిగత లేదా ఆర్థిక ప్రయోజనం ఉన్న వ్యవహారాలలో BrandSafway కు ప్రాతినిధ్యం వహించడం;
- పబ్లిక్ హోల్డింగ్ కార్పోరేషన్‌లో 1% కంటే తక్కువ పెట్టుబడి మినహా మీరు లేదా మీ కుటుంబ సభ్యులు వ్యక్తిగత లేదా ఆర్థిక ప్రయోజనం కలిగి ఉన్న సప్లయర్లకు వ్యాపారాన్ని మళ్ళించడం;
- వినియోగదారులు, కాంట్రాక్టర్లు లేదా సప్లయర్ల తరుపున పనిచేస్తున్న వ్యక్తిగత ప్రయోజనాలను లేదా బహుమతులను కోరడం, ఇది వినియోగదారులు లేదా సప్లయర్ల నుండి లేదా వారి తరపున పనిచేసే వారి నుండి మీ వ్యాపార వివేచనను ప్రభావితం చేయగలదు;
- BrandSafway వనరులను, మీ హోదాను దుర్వినియోగం చేయడం లేదా అసంబద్ధ వ్యక్తిగత ప్రయోజనం కొరకు ప్రభావితం చేయడం లేదా మీ వెలుపలి కార్యకలాపాలు లేదా ప్రయోజనాలకు ప్రాచుర్యం కలిగించడం;
- BrandSafway కు పోటీదారు సంస్థతో పోటీపడటం లేదా తరపున పనిచేయడం;
- ఇన్‌సైడర్ ట్రేడింగ్‌లో; లేదా BrandSafway యొక్క అత్యుత్తమ ప్రయోజనాలతో మీ వ్యక్తిగత ప్రయోజనాలు భిన్నంగా ఉండే ఇతర పరిస్థితుల్లో భాగస్తులుగా ఉండటం.

నిర్దిష్ట ఆమోదం లేకుండగానే ప్రయోజన వైరుధ్యాలను నివారించాలి. ఒక లావాదేవీ సరియైనదిగా ఉందా లేదా అని అనుమానం ఉన్నప్పుడు లేదా అలాంటి సరియైనది కాకుండా ఉండే అవకాశం ఉన్నప్పుడు, మీ మేనేజర్‌ను లేదా చీఫ్ కంప్లయన్స్ ఆఫీసర్ ను సంప్రదించండి. ప్రయోజన వైరుధ్యతగా పరిగణించబడే అన్ని పరిస్థితులను మరియు సందర్భాలను వివరించడం చాలా కష్టం. నిర్వచించడానికి సంక్లిష్టంగా ఉండే ప్రదేశాలు సమీప పరిస్థితులను గుర్తించడం ద్వారా పరిగణించబడతాయి. ప్రయోజన వైరుధ్యత ఖచ్చితంగా ఉండే అవకాశమున్న చోట్ల, అట్టి వైరుధ్యాన్ని సరిదిద్దుకోవడానికి ఉద్యోగికి సముచితమైన సమయం ఇవ్వబడుతుంది. కొన్ని న్యాయపరిధుల్లో, వర్తించే చట్టాల క్రింద కొన్ని ప్రయోజన వైరుధ్యాలు నిషేధించబడ్డాయి మరియు అట్టి వర్తించే చట్టాల ఉల్లంఘనకు దారితీసే ఎటువంటి చర్యలకు ఉద్యోగులు పాల్పడకూడదు.

## V. ప్రయోజన సంభావ్య వైరుధ్యాల వెల్లడి

ప్రయోజన వైరుధ్యం చోటుచేసుకునే అవకాశమున్న చర్యలు లేదా సంబంధాలలో నిమగ్నమైయున్న ఉద్యోగులు BrandSafway యొక్క ఉత్తమ ప్రయోజనాలను కాపాడటం కోసం అట్టి ప్రయోజన వైరుధ్యత యాజమాన్యం యొక్క సమీక్షకు మరియు ఆమోదం కొరకు రాగానే తప్పనిసరిగా వెల్లడి చేయాలి. అట్టి వెల్లడి ఒకవేళ ప్రత్యేకంగా అభ్యర్థించబడితే వ్రాతపూర్వకంగా సమర్పించబడాలి.

## VI. బయట వేరే ఉద్యోగంబయట

పూర్తిస్థాయి ఉద్యోగులకు అనుబంధ లేదా రెండో ఉద్యోగం ఇవ్వడం నిరుత్సాహపరచబడుతుంది మరియు అది చట్ట వ్యతిరేకం కావచ్చు. మీరు BrandSafway తో ఒక ఉద్యోగ ఒప్పందం లేదా సమ్మతిని కలిగి ఉంటే, అందులో ప్రత్యేకించి అనుబంధ లేదా

రెండో ఉద్యోగానికి వీలు తొలగించబడి ఉంటుంది. ఒప్పందం ప్రకారం నిషేధించబడకుండా మరియు చట్ట వ్యతిరేకం కాని చోట, అనుబంధ లేదా రెండో ఉద్యోగం, ఒకవేళ అట్టి ఉద్యోగం BrandSafway లో మీ విధులతో జోక్యం కలిగి ఉండనిదిగా ఉంటే లేదా BrandSafway యొక్క ప్రయోజనాలతో వేరే విధంగా వైరుధ్యతను కలిగి ఉండని పక్షంలో నిషేధం కాదు. పూర్తి స్థాయి BrandSafway ఉద్యోగులు మా పోటీదారులు, సప్లయర్లు లేదా వినియోగదారుల కొరకు ఎప్పుడూ పనిచేయకూడదు. మీకు అనుబంధ లేదా సెకండరీ ఉద్యోగం ఉంటే, దయచేసి ఆ విషయాన్ని తగిన యాజమాన్య సిబ్బందికి తెలియజేయండి.

### VII. బయటి ప్రయోజనాలు

BrandSafway వ్యవహరించే లేదా పోటీపడే సంస్థలు లేదా వ్యాపారాలతో ఎటువంటి ఆర్థిక ప్రయోజనం కలిగి ఉండకుండా తృతీయ పక్షాలతో చేసే లావాదేవీలకు BrandSafway ఉద్యోగులు బాధ్యత వహిస్తారు. BrandSafway విషయాలలో ఒక ఉద్యోగి వివేచనను ప్రభావితం చేయనంత వరకు పబ్లిక్‌గా ట్రేడింగ్ చేసే సంస్థలలో స్టాక్ ప్రయోజనాలు ఉల్లంఘనగా భావించబడవు.

### VIII. బయటి  డైరెక్టర్‌షిప్‌లు

మా ఉద్యోగులు నిర్హేతుకంగా లేదా అకారణంగా నిలిపిఉంచబడని ఒక వ్రాతపూర్వక ఆమోదాన్ని చీఫ్ కంప్లయన్స్ ఆఫీసర్ నుండి పొందితేనే తప్ప ఏదైనా లాభార్జన సంస్థకు (నాన్ ప్రాఫిట్ లేదా చారిటబుల్ సంస్థలకు మినహా) డైరెక్టర్లు లేదా ట్రస్టీలుగా లేదా సలహాదారులుగా లేదా కన్సెల్టెంట్లుగా పనిచేయడం నిషేధించబడింది.

### IX. కార్పోరేట్ అవకాశాలు

అవకాశం వచ్చినప్పుడు BrandSafway న్యాయ సమ్మతమైన ప్రయోజనాలను పొందేలా చూసే బాధ్యతను ఉద్యోగులు కలిగి ఉన్నారు మరియు ఈ క్రింది వాటి నుండి నిషేధించబడి ఉంటారు:

- కార్పోరేట్ ప్రాపర్టీ, సమాచారం లేదా హోదాను కలిగి ఉండటం ద్వారా తాము కనుగొన్న వాటి నుండి తమ కొరకు అవకాశాలు అందిపుచ్చుకోవడం;
- కార్పోరేట్ ప్రాపర్టీ, సమాచారం లేదా హోదాను వ్యక్తిగత లాభానికి ఉపయోగించడం; మరియు BrandSafwayతో పోటీపడటం.

### X. బహుమతులు, ఉపకారాలు మరియు వినోదం

వ్యాపార బహుమతులు, ఉపకారాలు మరియు వినోదం ఆరోగ్యకరమైన మరియు లక్ష్య సహిత వ్యాపార సంబంధాల నిర్వహణలో జోక్యం చేసుకోవచ్చు మరియు ఇట్టివి నిర్వహించేటప్పుడు జాగ్రత్తతో వ్యవహరించాలి. చట్టం లేదా నిబంధనల ప్రకారం ఇతరత్రా నిషేధించబడనప్పుడు, ఏ అధికారి, డైరెక్టర్ లేదా ఉద్యోగి చట్టవిరుద్ధమైన, అంగీకారయోగ్యం కాని తృతీయ పక్షాల నుండి నగదు రూపంలో లేదా నగదుకు సమాన రూపాల్లో, ఏదో కోసం ఏదో విధానంలో లేదా స్వీకర్త వ్యాపార వివేచనను ప్రభావితం చేసేవిగా అనిపించే ఎటువంటి అదనపు బహుమతులు, అసాధారణ ఆతిధ్యం, అపరిమిత వినోదం లేదా ఇతర ఉపకారాలు ఇవ్వడం లేదా స్వీకరించడం చేయకూడదు.

ప్రభుత్వ అధికారులకు బహుమతులు లేదా వినోదాలు చట్టం లేదా నిబంధనలచే నిషేధించబడి లేదా పరిమితం చేయబడి ఉంటాయి. ఒక ప్రభుత్వాధికారికి ఏదైనా బహుమతి లేదా వినోదాన్ని ఇచ్చేముందు దయచేసి చీఫ్ కంప్లయన్స్ ఆఫీసర్‌ను సంప్రదించండి.

వ్యక్తులు ఈ క్రింది ప్రమాణాలను కలిగి ఉంటేనే BrandSafway ఖర్చులతో వారికి బహుమతులు, ఉపకారాలు మరియు వినోదం అందించవచ్చు:

- అవి అంగీకరించబడే BrandSafway వ్యాపార విధానాలకు అనుగుణంగా ఉంటూ సంస్థ పుస్తకాలు మరియు రికార్డులలో తగిన విధంగా నమోదు చేయబడాలి;
- అవి తగినంత పరిమిత విలువకలవై ఉండాలి మరియు లంచంగా లేదా పే ఆఫ్‌గా పరిగణించబడే రూపంలో ఉండకూడదు;
- అవి వర్తించే స్థానిక చట్టాలు లేదా సాధారణంగా అంగీకరించబడే నైతిక లేదా సామాజిక ప్రమాణాలకు విభేదిస్తూ ఉండకూడదు; మరియు
- స్వీకర్త గుర్తింపుతో సహా వాస్తవాల బహిరంగ వెల్లడి, ఇరువురికీ ఇబ్బందికర పరిస్థితిని కలిగించకూడదు.

### XI. ఋణాలు

BrandSafway నుండి సంస్థలో పనిచేసే ఎవరైనా ఉద్యోగికి డబ్బు రూపంలో ఋణాలకు ముందస్తుగా బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ లేదా వారి నియమితుల ఆమోదం ఉండాలి.

# చట్టాలు, నియమనిబంధనలకు అనుగుణంగా

స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత మరియు నైతిక వ్యాపార విధానాలకు మరియు వర్తించే చట్టాలకు BrandSafway కట్టుబడి ఉంది. వర్తించే చట్టాలను పాటించలేకపోవడం నిర్వహణ ఆలస్యాలకు, ఖ్యాతి నష్టాలకు, దారితీస్తాయి మరియు BrandSafway క్రిమినల్ మరియు సివిల్ జరిమానాలు మరియు/లేదా ఎగుమతి ఆధిక్యత నష్టాలు పొందటానికి దారితీస్తుంది. అందరు ఇతర BrandSafway ఉద్యోగులతో పాటు మీరు కూడా వర్తించే చట్టాలను ఉల్లంఘిస్తే అందుకు జరిమానాలు లేదా క్రిమినల్ చర్యలను ఎదుర్కోవచ్చు అని తెలుసుకోవడం ముఖ్యం. ఈ కారణాలన్నింటివలన, వర్తించే చట్టాలు, నియమనిబంధనల పట్ల ధ్యాస కలిగి ఉంటూ వాటికి తగినట్లుగా నడుచుకోవడం ముఖ్యం.

### I. పోటీ మరియు యాంటీట్రస్ట్ చట్టాలు

పోటీ మరియు యాంటీట్రస్ట్ చట్టాలు స్వతంత్ర సంస్థను కాపాడుతూ వర్తకాన్ని లేదా ఆరోగ్యదాయక పోటీని పరిమితం చేసే ప్రవర్తనను నిషేధిస్తాయి. ఈ చట్టాలు మా వ్యాపారం యొక్క ప్రతి స్థాయికీ వర్తిస్తాయి. అవి మార్కెట్ అధికారాన్ని దుర్వినియోగం చేయడం, ధరలను నిర్ణయించడం, మార్కెట్ షేరింగ్ లేదా బిడ్-రిగ్గింగ్ వంటి పోకడలను ఎదుర్కొంటాయి. మా సేవలు లేదా ఉత్పత్తుల ధరలు లేదా కేటాయించే మార్కెట్లు, టెరిటరీలు లేదా వినియోగదారులు, కొంతమంది వినియోగదార్లను లేదా సప్లయర్లను బహిష్కరించడం, ఉత్పాదనను పరిమితం చేయడం లేదా వేరేవిధంగా నియంత్రించడం, లేదా వర్తకాన్ని నిలిపివేయడం లేదా చట్టంచే నిషేధించబడిన ప్రిడేటరీ లేదా పోటీ విరుద్ధ ఆర్థిక పోకడలకు సంబంధించి మా పోటీదారులతో చర్చించడం లేదా ఏర్పాట్లు లేదా అవగాహనలలోనికి ప్రవేశించడం నుండి BrandSafway ఉద్యోగులు పూర్తిగా నిషేధించబడ్డారు. ఇటువంటి రకపు ప్రవర్తనను కనబర్చిన సంస్థలు మరియు సంస్థ ఉద్యోగులకు పరిగణించదగ్గ జరిమానాలు విధించబడతాయి; ఇందులో డబ్బు కట్టాల్సిన జరిమానాలు మరియు ఖైదు ఉంటాయి.

### II. వాణిజ్య నియంత్రణ, మంజూరులు మరియు బహిష్కార-వ్యతిరేక చట్టాలు

BrandSafway తన కార్యకలాపాలు నిర్వహించే అనేక దేశాలు దిగుమతులు మరియు ఎగుమతులను నియంత్రించే మరియు/లేదా ఆర్థిక మంజూరులు లేదా ఆర్థిక బహిష్కరణలతో వ్యవహరించే చట్టాలను కలిగి ఉన్నాయి. ఎగుమతి నియంత్రణ మరియు దిగుమతి చట్టాలకు అనుగుణంగా ఉండటానికి, మీరు దేనిని షిప్పింగ్ చేస్తున్నారు/అందుకుంటున్నారు, మీరు ఎవరికి షిప్పింగ్ చేస్తున్నారు/ఎవరి నుండి అందుకుంటున్నారు మరియు షిప్‌మెంట్ ఎక్కడికి వెళ్తుంది అనే విషయాలను అర్థం చేసుకోవడం చాలా ముఖ్యం. వర్తించే నిషేధిత పార్టీల జాబితా లేదా మంజూరుల జాబితాపై గుర్తించబడిన ఏ వ్యక్తితో లేదా సంస్థతో వ్యాపారాన్ని నిర్వహించడం లేదా ఆర్థిక లావాదేవీలు నెరపడం BrandSafway కు నిషిద్ధం. సంస్థలు మరియు వ్యక్తులు సదరు దేశంచే వ్యతిరేకించబడే ఎటువంటి మంజూరులు లేదా బహిష్కరణలలో పాల్గొనకుండా బహిష్కరణ-వ్యతిరేక చట్టాలు నిషేధిస్తాయి. బహిష్కరణ అభ్యర్థనలు ఎన్ని రూపాల్లో అయినా రావచ్చు కానీ వీటిని తరచూ బిడ్ కొరకు పంపే ఆహ్వానాలు, డ్రాఫ్ట్ కాంట్రాక్ట్‌లు, పర్చేజ్ ఆర్డర్లు, లెటర్స్ ఆఫ్ క్రెడిట్, మరియు షిప్పింగ్ డాక్యుమెంట్లు లేదా సూచనల రూపంలో చూస్తాము. కొన్ని బహిష్కరణ అభ్యర్థనలు స్పష్టంగా ఉండగా, మరికొన్ని అభ్యర్థనలు మాత్రం అలా ఉండవు.

### III. ప్రభుత్వాలు మరియు ప్రభుత్వ ప్రతినిధులతో వ్యవహరించుట

BrandSafway జాతీయ ప్రభుత్వాలు లేక ప్రభుత్వ-స్వంత సంస్థలతో వ్యాపారాన్ని నిర్వహించవచ్చు. BrandSafway ఉద్యోగులు ప్రతి సంబంధంలో అత్యున్నత నైతిక ప్రమాణాలను ఆచరించాలి మరియు వ్యాపారాన్ని పొందటానికి లేదా నిలిపియుంచుకోవడానికి విదేశీ ప్రభుత్వాల అధికారులకు లేదా విదేశీ రాజకీయ అభ్యర్థులకు ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ఏ విధమైన విలువనైనా ఇవ్వకుండా నిషేధించే యుకె బ్రైబరీ చట్టం మరియు ఫారిన్ కరప్ట్ ప్రాక్టీసెస్ (FCPA) లతో సహా ప్రభుత్వ ప్రతినిధులతో వ్యవహారాలను గురించి తెలిపే వర్తించే చట్టాలు మరియు నిబంధనలకు అనుగుణంగా నడుచుకోవాలి. యునైటెడ్ స్టేట్స్‌కు బయట వ్యాపారం నిర్వహించే BrandSafway ఉద్యోగులు UK బ్రైబరీ చట్టం మరియు FCPA ఆవశ్యకతలను తెలుసుకుని ఉండాలి. ఏ దేశానికి చెందిన శాసన సభ్యులు, నియంత్రణ సంస్థలు, ప్రభుత్వ ఫీల్డ్ ఏజంట్లు లేదా రాజకీయ అభ్యర్థులతోనైనా వ్యవహరించేటప్పుడు వ్యాపారాన్ని పొందటానికి, నిలిపియుంచుకోవడానికి లేదా నిర్దేశించడానికి ఉద్దేశించే, అట్టి ఎవరైనా వ్యక్తులు అసంబద్ధ చర్యలు తీసుకునేలా లేదా ఆవశ్యక చర్యలు తీసుకోకుండా ఉండేలా లేదా వారి విధుల నిర్వహణలో తప్పుడు విధానంలో ప్రభావితం చేయడం వంటి ప్రవర్తనలకు BrandSafway ఉద్యోగులు పాల్పడకూడదు.

సాధారణ ప్రస్తావనగా, విలువచేసే పేమెంట్లు, బహుమతులు లేదా ఇతర వస్తువులను శాసన సభ్యులు, న్యాయాధికారులకు లేదా ఇతర ప్రభుత్వ అధికారులకు ఏ కారణం చేతనూ ఇవ్వకూడదు. వ్యాపారాన్ని ఇవ్వడానికి లేదా కొనసాగించడానికి మళ్ళింపును కలిగి లేని సాధారణ ప్రభుత్వ చర్యలకు వీలు కలిగించడానికి లేదా వేగిరం చేయడానికి విదేశీ ప్రభుత్వ లేదా క్వాసీ-ప్రభుత్వ ప్రతినిధులకు BrandSafway ఉద్యోగులు చేసే చెల్లింపులు సాంప్రదాయకమైనవి మరియు స్థానిక చట్టాలచే అనుమతించబడినవి అయినప్పటికీ ఇది మేము మా కార్యకలాపాలు నిర్వహించే అన్ని చోట్ల వర్తించబడుతుంది. తృతీయ పక్షాల వారి ఏజెంట్లు, డిస్ట్రిబ్యూటర్లు మరియు ప్రతినిధులు వారు BrandSafway తో చేసే ప్రాతినిధ్యాలలో ఈ నియమావళికి మరియు విధానాలకు అనుగుణంగా నడుచుకుంటారని BrandSafway ఆశిస్తుంది.

## IV. ఇన్‌సైడ్ సమాచారం, ఇన్‌సైడర్ ట్రేడింగ్ మరియు టిప్పింగ్

ఒక సంస్థ గురించిన బహిరంగం కాని మెటీరియల్ సమాచారం గురించి తెలిసిన వ్యక్తులు సెక్యూరిటీలను అమ్మడం లేదా కొనుగోలు చేయడాన్ని మరియు ఇతరులకు ఒక సంస్థ గురించిన బహిరంగం కాని మెటీరియల్ సమాచారం గురించి వెల్లడి చేయడం, తద్వారా వారి తిరిగి సంస్థ సెక్యూరిటీలను కొనుగోలు చేయకుండా "ఇన్‌సైడర్ ట్రేడింగ్" చట్టాలు నిషేధిస్తాయి. ఈ లావాదేవీలను సాధారణంగా "ఇన్‌సైడర్ ట్రేడింగ్" లేదా "టిప్పింగ్" అని పిలుస్తారు. ఇన్‌సైడర్ ట్రేడింగ్ లేదా టిప్పింగ్ కార్యకలాపాల్లో పాల్గొనడం BrandSafway ను బహిరంగం చేస్తుంది మరియు అట్టి కార్యకలాపాల్లో పాల్గొనే వ్యక్తులు మూడింతల అపరాధ మొత్తం, జరిమానాలు మరియు ఖైదు వంటి సివిల్ మరియు క్రిమినల్ చర్యలకు లోనవుతారు.

సంస్థకు సంబంధించిన బహిరంగం కాని మెటీరియల్ సమాచారాన్ని గురించి తెలిసిన సంస్థ యొక్క ఏ ఉద్యోగియూ ప్రత్యక్షంగా లేదా కుటుంబ సభ్యుల ద్వారా లేదా ఇతర వ్యక్తుల ద్వారా లేదా సంస్థల ద్వారా కంపెనీ సెక్యూరిటీలను కొనడం లేదా అమ్మడం చేయకూడదు (సెక్యూరిటీస్ ఎక్స్ఛేంజ్ చట్టం 1934 క్రింద నియమం 10b5-1 తో అనుగుణంగా ఉండే ముందుగా ఆమోదించబడిన వర్తక ప్రణాళిక ప్రకారం మినహా), లేదా బహిరంగం కాని మెటీరియల్ సమాచారాన్ని ఉపయోగించడం ద్వారా వ్యక్తిగత ప్రయోజనం పొందే ఎటువంటి చర్యల్లో పాల్గొనకూడదు, లేదా కుటుంబ సభ్యులు మరియు స్నేహితులతో సహా సంస్థ వెలుపలి వ్యక్తులకు సమాచారాన్ని చేరవేయకూడదు. అదనంగా, BrandSafway కొరకు పనిచేస్తున్న ఏ ఉద్యోగి, BrandSafway యొక్క కస్టమర్ లేదా సప్లయర్ వంటి BrandSafway వ్యాపారం చేసే ఏ సంస్థను గురించిన బహిరంగం కాని మెటీరియల్ సమాచారాన్ని తెలుసుకోకూడదు, అట్టి సమాచారం బహిరంగం చేయబడి ఇక ఆ సమాచారం మెటీరియల్ కానిది అయ్యే వరకు ఆ సంస్థ సెక్యూరిటీలలో ట్రేడ్ చేయకూడదు. ప్రస్తుత మరియు భవిష్యత్తులోని పెట్టుబడిదారులకు ఇరువురికీ వెల్లడి చేయబడే వరకు సమాచారం, "బహిరంగం -కానిది'గా ఉంటుంది, ఉదాహరణకు ఒక పత్రికా ప్రకటనలో వెల్లడి చేయబడే వరకు లేదా ప్రస్తుత మరియు భవిష్యత్ పెట్టుబడి దారులకు అందుబాటులో ఉండే ఒక వేదికపై ప్రచురించబడే వరకు. "మెటీరియల్ సమాచారం" లో ప్రాధాన్య కొత్త మార్కెట్లు, సేల్స్ మరియు ఆదాయ సంఖ్యలు, ప్రధాన ఒప్పందాలు, యాజమాన్య మార్పులు, నియంత్రణ మరియు చట్టపరమైన మార్పులు, మరియు సేకరణలు మరియు విలీనాల కొరకు ప్రణాళికలు ఉంటాయి.



# సమాచారం ఎలా నివేదించబడుతుంది

## I. డాక్యుమెంట్లు మరియు రికార్డ్లు

మా వ్యాపార రికార్డులు, రిపోర్ట్లు మరియు టాక్స్ రిటర్న్లు ఖచ్చితంగా, నిజాయితీగా మరియు సంపూర్ణంగా సిద్ధం చేయబడాలి, అంటే మేము మీరు అన్ని వ్యాపార సంబంధ సమాచారాన్ని నియాయితీగా మరియు సంపూర్తిగా నివేదించి నమోదు చేయాలని ఆశిస్తున్నామని దీనర్థం.

BrandSafway ఉద్యోగులు క్రిందివి జరిగేలా చూడాలి:

- అన్ని బిల్లింగ్లు, చెల్లింపులు లేదా ఏదేని ఇతర అకౌంటింగ్ లేదా అంతర్గత లావాదేవీలు వినియోగదారుల కాంట్రాక్టులు మరియు ఆమోద యంత్రాంగాలకు అనుగుణంగా ఉంటాయి.
- ఏ ఉద్దేశం కొరకూ వెల్లడి చేయబడని లేదా రికార్డ్ చేయబడని నిధి లేదా ఆస్తి అంటూ ఉండవు.
- చెక్కు లేదా ప్రధాన బ్యాంకులు సాధారణంగా ఉపయోగించే ఇతర అంగీకారయోగ్య బదిలీ విధానంలో, అధీకృత ఉద్యోగులు తప్ప విడుదలైన ఏ నిధుల నుండి ఎటువంటి విత్డ్రాల్లు జరుగవు. ఏ చెక్కూ "క్యాష్" లేదా గుర్తించదగని పేయీ రూపంలో చెల్లించబడేలా జారీ చేయబడదు.
- BrandSafway లేదా ఏ సబ్సిడరీ యొక్క పుస్తకాలు మరియు రికార్డులలో ఎటువంటి అసత్య లేదా కృత్రిమ ఎంట్రీలు ఏ కారణం చేతనూ చేయబడవు, మరియు అట్టి ఎంట్రీకి కారణమయ్యే ఏ అమరికలో ఉద్యోగులెవరూ పాల్గొనకూడదు.
- చెల్లింపు చేసిన మొత్తంలోని ఏ భాగమూ అట్టి చెల్లింపుకు ఉండే మద్దతు డాక్యుమెంట్లలో తెలుపబడిన ఉద్దేశానికి తప్ప మరే ఇతర ఉద్దేశం కొరకు ఉపయోగించబడుతుందనే ఉద్దేశంతో చేయబడే లేదా అలా అర్థం చేసుకుని చేసే ఏ చెల్లింపు ఆమోదించబడదు.
- వర్తించే రికార్డులను భద్రపరిచే విధానాలకు అనుగుణంగా డాక్యుమెంట్లు మరియు రికార్డులు నిల్వచేయబడతాయి.

## II. అకౌంటింగ్ పద్ధతులు మరియు నియంత్రణలు

ఆర్థిక లావాదేవీలను చేసే లేదా నమోదు చేసే పనిలో నిమగ్నమై ఉండే ఉద్యోగులు BrandSafway ఫైనాన్స్ మరియు అకౌంటింగ్ విధానాలతో లేదా మీ ప్రాంతం లేదా వ్యాపారానికి ప్రత్యేకంగా సంబంధించిన విధానాలతో మరియు స్థానిక చట్టాలు మరియు నిబంధనలు మరియు యుఎస్ యొక్క సాధారణ ఆమోదిత అకౌంటింగ్ సూత్రాలతో అనుగుణంగా

ఆర్థిక వివరాలను సిద్ధంచేయడానికి వీలు కలిగించేలా అట్టి లావాదేవీలు సమయానికి, ఖచ్చితంగా మరియు సంపూర్తిగా మా పుస్తకాలు మరియు రికార్డులలో నమోదయ్యేలా మరియు మా అన్ని ఆస్తులకు లెక్కను నిర్వహించడానికి చూసే బాధ్యత కలిగి ఉంటారు.

BrandSafway యొక్క ఆర్థిక వివరాలను ఆడిటింగ్ చేసే లేదా సమీక్ష చేసే పనిలో నిమగ్నమైయున్న ఏ స్వతంత్ర అకౌంటెంట్ను బలవంతపెట్టుట, తప్పుదోవ పట్టించుట, లేదా మోసపూరితంగా ప్రభావితం చేయుట BrandSafway ఉద్యోగులందరికీ నిషేధం.

## III. సపోర్టింగ్ డాక్యుమెంటేషన్

ఇన్వాయిస్లు, చెక్కుల అభ్యర్థనలు, మరియు ప్రయాణ ఖర్చుల నివేదికలు వంటి సపోర్టింగ్ డాక్యుమెంటేషన్ తప్పనిసరిగా వాస్తవ లావాదేవీలను ఖచ్చితంగా మరియు పూర్తిగా వివరించేవిగా ఉండాలి. చెల్లింపు చేసిన మొత్తంలోని ఏ భాగమూ అట్టి చెల్లింపుకు ఉండే మద్దతు డాక్యుమెంట్లలో తెలుపబడిన ఉద్దేశానికి తప్ప మరే ఇతర ఉద్దేశం కొరకు ఉపయోగించబడుతుందనే ఉద్దేశంతో BrandSafway నిధులు చెల్లింపు చేయబడవు. సపోర్టింగ్ డాక్యుమెంటేషన్ ఖచ్చితంగా మరియు చట్టాలు లేదా BrandSafway విధానాలచే అందించబడిన విధంగా ఉండాలి.


ఏదేని ప్రభుత్వ సంస్థ న్యాయపరిధిలోని ఏ విషయం యొక్క అయినా దర్యాప్తును లేదా తగిన పరిపాలనలో జోక్యం చేసుకునే, ప్రభావితం చేసే లేదా అడ్డగించే ఉద్దేశంతో డాక్యుమెంట్లు లేదా రికార్డులలో మార్పులు చేసే, నాశనం చేసే లేదా తప్పుగా చూపించడం నుండి BrandSafway ఉద్యోగులు నిషేధించబడ్డారు.

## IV. తప్పుడు ప్రాతినిధ్యాలు, తప్పుడుగా చూపించే రికార్డులు మరియు మోసం

ఏ మోసమైనా కనుగొనబడి నివేదించబడాలి, మరియు అన్నిటికంటే అధికంగా, నివారించబడాలి. వాస్తవాలను లేదా రికార్డులను తప్పుగా చూపించడాన్ని సమర్ధించడం లేదా ఆఖరుకి పరిగణించడం చేయకూడదు. ఈ నియమావళి మరియు విధానాల ఉల్లంఘన, స్థానిక చట్టాలకు లోబడి సస్పెన్షన్ మరియు ఉద్యోగం నుండి తొలగింపు మరియు/లేదా వర్తించే చట్టాల ప్రకారం తగిన క్రిమినల్ లేదా సివిల్ ప్రొసీడింగ్స్‌ప్రారంభించడం వంటి క్రమశిక్షణ చర్యలకు దారితీయవచ్చు.

## V. అధికార కేటాయింపు విధానం

ఉద్యోగులందరూ అధికార కేటాయింపు (DOA) విధానంలో నిర్వచించబడిన అధికార పరిమితులకు కట్టుబడి ఉండాలి.



# సంస్థ ఆస్తి

ఒక సురక్షితమైన, ధర-ప్రభావిత వ్యాపారాన్ని నడపడానికి ఆస్తుల గురించి శ్రద్ధ వహించడం తప్పనిసరి మరియు మా ఆస్తులను కాపాడటం BrandSafway ఉద్యోగులందరి బాధ్యత. BrandSafway ఉద్యోగులు వృధా మరియు దుర్వినియోగాలనుండి సంస్థ ఆస్తులను మరియు సంపదలను కాపాడుతూ జాగ్రత్తతో మరియు గౌరవంతో నిర్వహించాలి.
BrandSafway ఆస్తులలో భౌతిక ఆస్తులు, పరికరాలు మరియు మూలధనం మాత్రమే కాక ఇతర సెక్యూరిటీలు మరియు నగదు, ఆఫీస్ సామాగ్రి, సప్లైలు మరియు సమాచార వ్యవస్థ వంటి దృశ్యనీయ ఆస్తులు కూడా ఉంటాయి. ఇందులో వినియోగదారుల జాబితా, ధరల సమాచారం, సాఫ్ట్‌వేర్, పేటెంట్లు, ట్రేడ్‌మార్క్‌లు, కాపీరైట్లు మరియు ఇతర ప్రొప్రయిటరీ సమాచారం మరియు నో-హౌ వంటి మేధో సంపత్తి కూడా ఉంటుంది.

### I. ఉత్పత్తులు మరియు సేవలు

మా ఉత్పత్తులు మరియు సేవలు BrandSafway యొక్క సొత్తు. ఉద్యోగులు తమ విధులను నిర్వహించే సమయంలో సమయంలో వారు BrandSafway ఉత్పత్తులు లేదా సేవల అభివృద్ధి, పురోగతి మరియు ఆచరణకు అందించిన తోడ్పాటు అంతయూ BrandSafway ఆస్తిగానే పరిగణించబడుతుంది మరియు అట్టి ఉద్యోగి విధులనుండి తొలగించబడిన తర్వాత కూడా అలాగే నిలిచి ఉంటుంది.

### II. నిధులు

తమకు బాధ్యతగా అప్పగించబడిన BrandSafway నిధులకు ఉద్యోగులు వ్యక్తిగతంగా జవాబుదారీతనాన్ని కలిగి ఉండాల్సి ఉంటుంది. BrandSafway నిధుల్లో కరెన్సీ, చెక్కులు, క్రెడిట్ లేదా ఛార్జ్ కార్డ్‌లు, మనీయార్డర్లు, పోస్టేజ్, బిల్లులు, రీఇంబర్స్ మెంట్ క్లెయిములు, చెల్లించాల్సినవి, రావాల్సినవి, అంచనాలు, పేచెక్కులు, వ్యయ భర్తీలు మరియు ఇన్‌వాయిస్‌లు మొదలైనవి ఉంటాయి. ఉద్యోగులు ఈ క్రింది విధంగా BrandSafway నిధుల సంరక్షణ ఉపయోగం మరియు రికార్డింగ్‌ను నిర్వహించాలి:

- సంస్థ నిధుల భద్రత కొరకు BrandSafway విధానాలకు లోబడి ఉండటం;
- భర్తీ రూపంలో సంస్థచే వ్యయం చేయబడే సంస్థ నిధులు లేదా వ్యక్తిగత నిధులకు ప్రతిగా BrandSafway మంచి విలువను పొందేలా చూడటం;
- సహేతుకమైన, వాస్తవమైన మరియు అధికారికమైన ఖర్చులకు మాత్రమే భర్తీని కోరడం; మరియు
- మేము ఆమోదించే రికార్డులు BrandSafway నిధుల సరియైన వినియోగాన్ని ప్రతిబింబిస్తూ ఖచ్చితంగా, నిజాయితీగా మరియు ఎప్పటికప్పుడు సిద్ధంగా ఉండేలా చూడటం.

### III. కంప్యూటర్లు, సర్వర్లు మరియు సాఫ్ట్‌వేర్

BrandSafway కంప్యూటర్లు, సర్వర్లు, ఎలక్ట్రానిక్ మీడియా సిస్టమ్‌లు మరియు BrandSafway కంప్యూటర్ సిస్టంలలోనికి ఎక్కించిన సమాచారమంతా BrandSafway యొక్క సొత్తు మరియు ఇది వర్తించే చట్టాలకు లోబడి ఉంటుంది. BrandSafway యొక్క ఇమెయిల్ సిస్టం, ఎలక్ట్రానిక్ కమ్యూనికేషన్ సిస్టమ్‌లు మరియు ఇంటర్నెట్ యాక్సెస్‌లు సంస్థ వ్యాపార నిర్వహణ కొరకు అందించబడి ఒక ప్రభావవంతమైన, నైతికమైన, ఇబ్బందికి గురిచేయని మరియు న్యాయమైన విధానంలో ఉపయోగించడానికి ఉద్దేశించబడినవి. అరుదైన సందర్భాల్లో ఇమెయిల్‌ను మరియు ఇంటర్నెట్ సేవలను వ్యక్తిగత ఉద్దేశాల కొరకు ఉపయోగించడాన్ని BrandSafway అనుమతిస్తుంది, అయితే అట్టి ఉపయోగం ప్రభావవంతమైనదై, నైతికమైనదిగా, ఇబ్బందిపెట్టనిదిగా, న్యాయసమ్మతమైనదిగా ఉంటూ సంస్థ వ్యాపార కార్యకలాపాలలో లేదా ఉద్యోగుల పని-సంబంధ కర్తవ్య బాధ్యతలలో జోక్యం కలిగి ఉండనిదై ఉండాలి. ఉద్యోగులు వర్తించే BrandSafway విధానాలు లేదా వారి ప్రదేశానికి లేదా వ్యాపారానికి నిర్దిష్టమైన విధానాలను అనుసరించాలని ఆశించబడటంతో పాటు ఈ వనరులను వ్యక్తిగతంగా ఉపయోగించేటప్పుడు మంచి వివేచన మరియు సంయమనం కలిగి ఉండాలని ఆశించబడింది. అలా చేయలేకపోతే అది ఈ నియమావళిని ఉల్లంఘించినట్టుగా భావించబడి, వ్యక్తిగత ఉపయోగానికి అట్టి వనరులన్నింటి యొక్క లేదా కొన్నింటి యొక్క సౌలభ్యతను నిలిపివేయడానికి దారితీస్తుంది. BrandSafway' కంప్యూటర్ సెక్యూరిటీ సంరక్షణను తొలగించడానికి, పనిచేయకుండా చేయడానికి లేదా ఛేదించడానికి చేసే ఏ ప్రయత్నమైనా అది, సస్పెండ్ కావడం మరియు ఉద్యోగం నుండి తొలగించబడటం వంటి ఎటువంటి క్రమశిక్షణ చర్యకైనా దారి తీయవచ్చు.

రోజురోజుకు అనేక దేశాలు "వ్యక్తిగత సమాచారం" (పేరు, ఇంటి మరియు ఆఫీస్ సంప్రదింపు వివరాలు, మొదలైనవి) యొక్క సేకరణ, ప్రాసెసింగ్ మరియు ఉపయోగాన్ని మరింత కఠినంగా నియంత్రిస్తున్నాయి. ఏవైనా BrandSafway విధానాలు మరియు వర్తించే ఒప్పందపరమైన కర్తవ్య బాధ్యతలకు అదనంగా ఈ వ్యక్తిగత సమాచారం సేకరించబడిన ప్రదేశం, ప్రాసెస్ చేయబడిన ప్రదేశం లేదా ఉపయోగించబడిన ప్రదేశం యొక్క న్యాయపరిధిలో ఉండే వర్తించే చట్టాలు నిబంధనలతో BrandSafway ఉద్యోగులు అనుగుణంగా ఉండాలి.

సోషల్ నెట్‌వర్కింగ్‌ను ఉపయోగించడం అనేది ఎంతో విలువైన ఉపకరణం. అయితే, సోషల్‌నెట్‌వర్కింగ్‌ను సరిగా ఉపయోగించకపోతే, అది మీకు మరియు BrandSafway కు అదనపు ప్రమాదాన్ని కలిగించవచ్చు. తగిన విధంగా ఆమోదించబడనంతవరకూ ఎప్పుడూ BrandSafway గురించి లేదా మీ వ్యాపార యూనిట్ గురించి సమాచారాన్ని సోషల్ నెట్‌వర్కింగ్‌లో పోస్ట్ చేయకండి. BrandSafway పేరుపై ఎటువంటి సోషల్ మీడియా ప్లాట్‌ఫాంలపై ఏవిధమైన ఖాతాలను ఉద్యోగులు ఏర్పాటు చేయకూడదని (ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా) మరియు/లేదా BrandSafway కొరకు మరియు/లేదా తరపున దేనినీ తెలుపరాదనీ లేదా పోస్ట్ చేయరాదని కఠినంగా సూచించడమైనది. BrandSafway గురించి లేదా మీ వ్యాపార యూనిట్ గురించిన తప్పుడు సమాచారాన్ని కలిగియుండే దేన్నైనా మీరు సోషల్ నెట్‌వర్కింగ్‌లో పోస్ట్ చేయబడటం చూస్తే దయచేసి మీ మేనేజర్‌కు లేదా చీఫ్ కంప్లయన్స్ ఆఫీసర్‌కు తెలుపండి.

### IV. ప్రొప్రయిటరీ మరియు గోప్యనీయ సమాచారం

ఉద్యోగులందరూ BrandSafway యొక్క ప్రొప్రయిటరీ మరియు గోప్యనీయ సమాచారాన్ని కాపాడుతూ అనధికార వెల్లడి నుండి సంరక్షించాల్సిన బాధ్యతను కలిగి ఉన్నారు. ఏదైనా ఒప్పందం క్రింద సంస్థ కఠినమైన గోప్యతా కర్తవ్య బాధ్యతకు కట్టుబడి ఉంటే, ఉద్యోగి కూడా అట్టి కఠినమైన కర్తవ్య బాధ్యతకు కట్టుబడి ఉండాలి. ఏదైనా కారణంచే ఉద్యోగి, విధుల నుండి తొలగించబడిన తర్వాత కూడా ఈ బాధ్యత కొనసాగుతుంది.

గోప్యనీయ సమాచారంలో ఇంకా ప్రకటించని ఉత్పత్తి, వ్యాపార లేదా ఆర్థిక సమాచారం, సముపార్జన మరియు పెట్టుబడుల విక్రయ ప్రణాళికలు, పోటీ స్థితి, వ్యాపార విధానాలు, వినియోగదారుల సమాచారం, ఉత్పత్తి వ్యయాలు మరియు పోటీదారులకు ఉపయోగపడే లేదా వెల్లడిచేసిన పక్షంలో BrandSafwayకు, మా వినియోగదారులకు లేదా సప్లయర్లకు నష్టం కలిగించే ఇతర బహిరంగ సమాచారంతో పాటు BrandSafway కు సంబంధించిన అబహిర్గత సమాచారం చేరి ఉంటుంది.

ప్రొప్రయిటరీ సమాచారంలో పేటెంట్లు, ట్రేడ్‌మార్క్‌లు, కాపీరైట్లు, వర్తక రహస్యాలు మరియు అన్ని ఇతర సున్నితమైన లేదా ప్రైవేటు సాంకేతిక, ఆర్థిక మరియు వ్యాపార సమాచారం ఉంటుంది. అనధికారిక వెల్లడి, మాకు దాని విలువను తొలగించడమే కాకుండా ఇతరులకు అనుచిత ప్రయోజనాన్ని కలిగించినవారవుతారు.

ప్రొప్రయిటరీ మరియు గోప్యనీయ BrandSafway సమాచారాన్ని తగిన అనుమతి లేకుండా ఎవరికీ వెల్లడి చేయకూడదు. ప్రొప్రయిటరీ మరియు గోప్యనీయ డాక్యుమెంట్లను సురక్షితంగా మరియు భద్రంగా కాపాడాలి. సాధారణ వ్యాపార కలాపాలు నిర్వర్తించే క్రమంలో సప్లయర్లు, వినియోగదారులు, మరియు పోటీదారులు వారి వ్యాపారానికి ప్రొప్రయిటరీగా ఉన్న సమాచారాన్ని మీకు తెలియజేయవచ్చు. ఈ గోప్యతలను గౌరవించాలి.

సాధారణంగా, ఒక పోటీదారు గురించిన బహిరంగ సమాచారాన్ని సేకరించడం లేదా వ్యాపార నిర్వహణ కొరకు దానిని ఉపయోగించడం చట్ట వ్యతిరేకం లేదా అసంబద్ధం కాదు. పోటీదాయక మేధోసమాచారాన్ని నైతికంగా మరియు పోటీదారుల ప్రొప్రయిటరీ సమాచారాన్ని సంరక్షించే చట్టాలు మరియు నిబంధనలకు అనుగుణంగా సేకరించాలి. ఉదాహరణకు, అట్టి మేధో సమాచారాన్ని వెబ్‌సైట్లు, వ్యాపార ప్రకటనలు, బ్రోచర్లు లేదా బహిరంగ సమర్పణలనుండి బహిరంగ మూలాలనుండి సేకరించడం సరియైనదే, కానీ ఒక గత ఉద్యోగ సంస్థ, అది పోటీదారు అయినా, కాకపోయినా అట్టి గత ఉద్యోగ సంస్థ యొక్క ప్రొప్రయిటరీ సమాచారాన్ని ఉపయోగించడం తగిన పని కాదు. BrandSafway మా పోటీదారుల ప్రొప్రయిటరీ లేదా గోప్యనీయ సమాచారాన్ని గౌరవిస్తుంది మరియు అట్టి ప్రొప్రయిటరీ మరియు గోప్యనీయ సమాచారాన్ని పొందకుండా చూడాల్సిందిగా ఉద్యోగుల నుండి ఆశిస్తుంది. పోటీ సమాచారం యొక్క ఒక మూలం తగినదా కాదా అని మీకు ఖచ్చితంగా తెలియకపోతే, న్యాయ విభాగం యొక్క చీఫ్ కంప్లయన్స్ ఆఫీసర్‌ను దయచేసి సంప్రదించండి.

### V. దొంగిలించబడకుండా నివారించడం

సాధారణ జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా మరియు వివేకంతో సంస్థ ఆస్తుల పట్ల వ్యవహరించడం ద్వారా దొంగతనం లేదా దుర్వ్యయాల నుండి BrandSafway ఆస్తులకు అయ్యే నష్టాలను తగ్గించడం. లాకప్ పరికర సామగ్రి, సప్లైలు మరియు మెటీరియల్‌లు, అనుమానిత వ్యక్తులు లేదా కలాపాలను తెలియజేయడం మరియు గోప్యనీయ BrandSafway సమాచారాన్ని అనధికారిక వ్యక్తులముందు చర్చించకుండా నియంత్రించడం.

# BrandSafway కమ్యూనిటీ

BrandSafway ఉద్యోగులలో అనేక సంస్కృతులు, తెగలు, భాషలు మరియు జీవన విధానాలు ప్రతిబింబిస్తాయి మరియు మేము పనిచేస్తున్న మార్కెట్ లా భిన్నంగా ఉన్న ఉద్యోగులను ఆకర్షించి, అభివృద్ధి పరుస్తూ నిలిపియుంచుకోవడానికి కృషి చేస్తాము. ఉద్యోగుల భిన్నత్వంలోని బలాన్ని స్వీకరించి, ఉద్యోగులు ఒకరితో ఒకరు గౌరవంగా మసలుకునే వివక్ష రహిత కలుపుగోలు పని వాతావరణాన్ని వృద్ధి చేసి దానిని నిర్వహించడానికి BrandSafway కట్టుబడి ఉంది. ఈ లక్ష్యాలను ముందుకు తీసుకెళ్లడానికి BrandSafway ఒక సంస్థ భిన్నత్వ స్టేట్‌మెంట్‌ను రూపొందించింది.
BrandSafway సంస్కృతి మరియు భిన్నత్వానికి మద్దతుగా ఉంటూ ప్రోత్సహించడానికి మీరు చేయగలిగినదంతా చేయాలని మేము కోరుతున్నాం. కలిసి పనిచేయడం ద్వారా, లోతైన అవగాహన, పరస్పర గౌరవం, మానవ మర్యాద మరియు నిష్పక్షపాతము కలిగి ఉండటం పట్ల ఒక నిబద్ధతపై నిర్మించబడిన ఒక వివక్ష రహిత ప్రపంచాన్ని నిర్మించడంలో మనం సహాయపడవచ్చు.

### I. నిష్పాక్షిక ఉద్యోగ మార్గదర్శకాలు

మేము ఉద్యోగ కల్పన మరియు ఇతర వ్యాపార నిర్ణయాలను వయసు, జాతి, పౌరసత్వం, వైకల్యత, లింగం, తెగ, మతం, జాతీయ మూలం, వైవాహిక స్థితి, లైంగిక వైఖరి, సైనిక సేవలు, వెటరన్ స్థితి లేదా చట్టంచే కాపాడబడే ఇతర గుణాత్మక లక్షణాల విషయంలో వివక్ష చూపకుండా తీసుకుంటాం. ఉద్యోగం ఇచ్చేటప్పుడు వర్తింపచేసే నిబంధనలు మరియు షరతుల విషయంలో వివక్షను మేము నిషేధించాము. దీనికి అదనంగా, మహిళలు, మైనారిటీలు, వైకల్యం కల వ్యక్తులు మరియు వెటరన్లకు ఉపాధి అవకాశాలు పెంపొందింపజేయడానికి న్యాయసమ్మతమైన ధృఢమైన చర్యలు చేపడతాం.

### II. సానుకూల పని వాతావరణం

మేము అన్ని రూపాలలో వేధింపులను నిషేధించాము. ఇందులో లింగం, తెగ, జాతి, లైంగిక వైఖరి, భౌతిక లేదా మానసిక వైకల్యత, వయసు మతం, వెటరన్ స్థితి, జాతీయ మూలం లేదా ఏదైనా ఇతర చట్టపరంగా సంరక్షించబడే స్థితికి సంబంధించి ఎవరైనా ఉద్యోగి పట్ల చులకనగా ప్రవర్తించడం, కించపర్చడం లేదా ఇబ్బంది పెట్టే లేదా భయపెట్టే ప్రవర్తనలు ఉంటాయి.
దీనికి అదనంగా, BrandSafway ఉద్యోగులు, వారు BrandSafway ఆస్తుల వద్ద లేదా BrandSafway వ్యాపారంలో ఉన్నప్పుడు దాడులకు పాల్పడటం, ప్రతికూల భౌతిక ఆచ్ఛాదనం లేదా భయపెట్టడం, కొట్లాట, బెదిరించడం, భౌతిక దాడి లేదా హింసను గురించి మాటలతో బెదిరించడం లేదా స్వభావంలో భయపెట్టే, ప్రతికూల లేదా దూషణగా ఉండే ఏదైనా ఇతర చర్యలకు పాల్పడకూడదు.
వేధింపులకు పాల్పడే లేదా వేధింపులను విస్మరించే ఎవరైనా సస్పెండ్ కావడం మరియు ఉద్యోగం నుండి తొలగించబడటం వంటి ఎటువంటి క్రమశిక్షణ చర్యలకైనా గురికావచ్చు.

### III. లైంగిక వేధింపులు

BrandSafway కు అనుబంధమై ఉన్న ఏ ఉద్యోగి, అధికారి, డైరెక్టర్ లేదా వ్యక్తి లైంగిక వేధింపులకు గురికాకూడదనే సూత్రానికి మేము కట్టుబడి ఉన్నాం. మేము గౌరవం, సమాన అవకాశాలను ప్రోత్సహించే మరియు లైంగిక వేధింపులతో సహా చట్ట వ్యతిరేక వివక్ష విధానాలు లేని పని ప్రదేశ వాతావరణాన్ని అందించడానికి కృషి చేస్తున్నాం.
స్వాగతించని లైంగిక చొరవలు/లైంగిక వేధింపులు, లైంగిక తోడ్పాటు కోసం చేసే అభ్యర్ధనలు, మరియు స్వాభావికంగా లైంగికపరమైన ఇతర మౌఖిక లేదా భౌతిక ప్రవర్తన మరియు మరే ఇతర విధానంలో లేదా రూపంలోనైనా పని వాతావరణ అమరికలో లైంగికంగా ఇబ్బందిపెట్టే ప్రదర్శనలు చేయడం వంటి చర్యలను మేము నిషేధించాము. లైంగిక వేధింపులకు సంబంధించిన ఆందోళనలను తగిన విధానంలో లేవనెత్తే లేదా లైంగిక వేధింపులపై ఫిర్యాదు దాఖలు చేసే ఉద్యోగులపై ప్రతీకార చర్యలకు పాల్పడటం తీవ్రంగా నిషేధించబడింది. ఒక గోప్య దర్యాప్తు జరిగిన తర్వాత, లైంగిక వేధింపుకలు పాల్పడినట్లు లేదా మరొకరిపై ప్రతీకార చర్యలకు పాల్పడినట్లు కనుగొనబడిన ఎవరైనా సస్పెండ్ కావడం మరియు ఉద్యోగం నుండి తొలగించబడటం వంటి ఎటువంటి క్రమశిక్షణ చర్యలకు లోను కావొచ్చు.

### IV. సరికాని అసంబద్ధ సంబంధాలు

పరస్పర అంగీకారంతో కూడిన లైంగిక లేదా శృంగార సంబంధాలలో తాము అధికారం కలిగి యున్న మేనేజ్‌మెంట్ సభ్యులు లేదా వ్యక్తులు ఉన్నప్పుడు అది అధికార దుర్వినియోగానికి సంబంధించిన సమస్యలకు దారితీస్తుంది. ఈ ప్రక్రియలోని బాధితులకు

ప్రతికూల పరిణామాలు ఏవీ చోటుచేసుకోకపోయినా, అట్టి అక్రమ సంబంధాలు ప్రయోజన వైరుధ్యానికి దారితీసే అవకాశం ఉంది లేదా ఇవి పక్షపాత లేదా ప్రాధాన్య పూర్వక ప్రవర్తనపై తోటి ఉద్యోగుల ఆరోపణలకు అవకాశం కలిగిస్తాయి. పని స్థలంలో లైంగిక లేదా శృంగార అక్రమ సంబంధాల వల్ల కలిగే సంభావ్య ప్రతికూల పరిణామాలను ఉద్యోగులందరూ గుర్తించాలి. అట్టి సంబంధాలలో ఉన్నవారు వాటిని జాగ్రత్తగా పరిగణించాలి మరియు ఆ సంబంధాలు కలిగి యున్న వారి ప్రవర్తన పట్ల ఇతర పక్షాల వారికి ఉండే ఏవైనా ఆందోళనలు లేదా పనిస్థలంపై అట్టి సంబంధాల వలన పడే ప్రభావం గురించి చట్టం లేదా నిబంధనలచే నిషేధించబడనంత వరకు హ్యూమన్ రిసోర్సెస్ ప్రతినిధులకు ఫిర్యాదు చేయాలి.

## V. పనిస్థలంలో గోప్యత

ఉద్యోగుల గోప్యతా హక్కులను మేము గౌరవిస్తాము. వ్యక్తిగత రికార్డులు, వ్యక్తిగతంగా గుర్తించదగ్గ సమాచారం మరియు మా ఉద్యోగుల గురించి ఇతర ప్రైవేటు సమాచారం కేవలం వ్యాపార, న్యాయపరమైన లేదా ఒప్పంద ఉద్దేశాల కొరకు మాత్రమే, అది కూడా చట్టపరంగా, ప్రభుత్వానికి అవసరమైనప్పుడు లేదా ఉపయోగకరమైనప్పుడు మాత్రమే వాడటానికి భద్రపరచబడతాయి. రికార్డులకు సౌలభ్యత కలిగి ఉండవలసిన న్యాయసమ్మతమైన మరియు ఉపయుక్త వ్యాపార ఆవశ్యకత ఉన్న అధీకృత BrandSafway ఉద్యోగులకు మాత్రమే ఉద్యోగుల రికార్డులకు సౌలభ్యత పరిమితం చేయబడింది. తగిన అనుమతి లేకుండా BrandSafway కు బయట ఎవరికీ ఉద్యోగుల యొక్క వ్యక్తిగత సమాచారాన్ని అందించడం జరగదు.
ఉద్యోగుల గోప్యతను నిర్వహించడానికి చూస్తూనే వర్తించే చట్టాల ప్రకారం ఆఫీసులు, డెస్క్‌లు, లాకర్లు, బ్యాగ్‌లు మరియు వాహనాల వంటి సంస్థ ఆస్తుల వాడకాన్ని పర్యవేక్షించడానికి BrandSafway హక్కును కలిగి ఉంది. దీనికి అదనంగా, సాంకేతికత యొక్క సమగ్రతను నిర్ధారించుకోవడానికి, మోసం మరియు దుర్వినియోగం నుండి కాపాడటానికి, అనధికారిక యాక్సెస్‌ను లేదా వినియోగాన్ని కనిపెట్టడానికి మరియు ఇతర వ్యాపార ఉద్దేశాల కొరకు కంప్యుటర్ నెట్‌వర్క్‌లు, డేటా ఫైల్స్, ఇమెయిల్, ఇంటర్నెట్ వినియోగం మరియు వాయిస్ మెయిల్ వంటి BrandSafway కమ్యూనికేషన్స్ మరియు కంప్యూటర్ సిస్టంలు వర్తించే చట్టాల ప్రకారం సంస్థచే పర్యవేక్షించబడతాయి.

## VI. యూనియన్లు మరియు శ్రామికుల ప్రాతినిధ్యాలు

సామూహిక ప్రాతినిధ్యం మనుగడలో ఉన్న చోట సద్విశ్వాసం మరియు పరస్పర గౌరవ సూత్రాలపై ఆధారపడి అట్టి ప్రాతినిధ్య సంస్థలతో సంబంధాలను నెలకొల్పడానికి BrandSafway పాటుపడుతుంది.



# పర్యావరణం, ఆరోగ్యం మరియు భద్రత

భద్రతే BrandSafway కు ప్రథమ విలువ. మీ మరియు మీ సహ-పనివారు మరియు మా వినియోగదారుల భద్రతకు మించి మాకేదీ ముఖ్యం కాదు. ఒక సురక్షితమైన మరియు ఆరోగ్యమైన పని స్థలాన్ని స్థాపించి నిర్వహించడానికి మరియు పర్యావరణంపై పడే ఏదైనా ప్రభావాన్ని తగ్గించడానికి మా వ్యాపారాన్ని నిర్వహించడానికి మేము అంకితభావంతో ఉన్నాం. ఉద్యోగుల ఆరోగ్యం మరియు భద్రత, మరియు పర్యావరణ పరిరక్షణకు సంబంధించి నియంత్రణ ఆవశ్యకతలను సంపూర్తిగా లేదా అంతకు మించి నెరవేర్చడానికి BrandSafway కట్టుబడి ఉంది.

ప్రతి BrandSafway ఉద్యోగి, భద్రతతో కూడిన జీవన విధానానికి ప్రాచుర్యం కలిగించడంలో సహాయపడే ప్రముఖ పాత్రను కలిగి ఉంటారు, తద్వారా ప్రతి BrandSafway ఉద్యోగి నుండి ఈ క్రిందివి ఆశించబడతాయి:

- పోస్ట్ చేసిన హెచ్చరికలు మరియు నిబంధనలను పాటించుట.
- ఉద్యోగంలో జరిగిన ఏదైనా సంఘటన లేదా గాయాన్ని లేదా పర్యావరణ లేదా భద్రత సమస్యను వెంటనే తగిన యాజమాన్యానికి నివేదించుట.
- మా పర్యావరణ, ఆరోగ్య మరియు భద్రత (EHS) విధానాలను మరియు మాన్యువల్స్‌ను మరియు క్రమ కాలవ్యవధుల్లో వెలువడే సేఫ్టీ బులిటెన్లను మరియు ఎప్పటికప్పుడు అందే హెచ్చరికలను అర్థం చేసుకుని అందుకు అనుగుణంగా ఉండటం.
- EHS నియంత్రణ ప్రమాదంలో ఉన్న, లేదా సంభావ్య జీవన-సంరక్షణ నియమాలు (LSR) ఉల్లంఘనకు లోనయ్యే సమస్యలు ఉన్న పనులు లేదా కార్యకలాపాన్ని గుర్తించినప్పుడు పని ఆపివేసే బాధ్యతను నిర్వర్తించుట.

### I. భద్రతా విధానాలు మరియు కార్యక్రమాలు

పర్యావరణాన్ని కాపాడటానికి మరియు మా ఉద్యోగులు, వినియోగదారులు, ఇతర కాంట్రాక్టర్లు, ప్రజలు మరియు పర్యావరణం యొక్క భద్రతను, ఆరోగ్యాన్ని మరియు మా సంక్షేమాన్ని కొనసాగించడానికి మేము రాజీపడని నిబద్ధతను అనుసరిస్తాం మా EHS కార్యక్రమాల్లో ఉద్యోగులందరినీ భాగస్తుల్ని చేస్తూ వారి పట్ల శ్రద్ధవహించే మా సంస్కృతి, సురక్షిత ప్రవర్తనకు మరియు ప్రమాదాలను ముందుగా అరికట్టడానికి స్ఫూర్తినిస్తుంది. మా సంస్థ వీటికి కట్టుబడి ఉంది:

- ప్రత్యేక శిక్షణ, తగిన పరికర సామగ్రి మరియు పరిశ్రమ-ఆధిపత్య ప్రక్రియలను అందించడం ద్వారా మా ఉద్యోగుల నుండి అద్భుతమైన EHS పనితీరుకు వీలు కలిగిస్తుంది.
- BrandSafway సురక్షితమైన ఉత్పత్తులు మరియు సేవలను తన వినియోగదారులకు అందించేలా, EHS విజయాల్లో పాల్గొనేలా మరియు సురక్షిత పని విధానాలు మరియు ప్రవర్తనలను బలోపేతం చేసేలా ఉద్యోగులను ఉద్యుక్తులను చేయడం.
- సానుకూల ప్రవర్తనలను బలోపేతం చేయడం మరియు EHS ఉద్దేశాలు మరియు ఆదర్శాలు సాధించబడేలా చూడటానికి అవసరమైన మేరకు జోక్యం చేసుకోవడంతో సహా మా పని స్థలాలు, మానవ పనితీరులను గమనించి ఆడిటింగ్ చేయడం.
- లీడింగ్ మరియు ల్యాగింగ్ ఇండికేటర్ సమాచారం, ట్రెండ్ అనాలిసిస్, ఉద్యోగుల ఇన్‌పుట్, ఆరోగ్యం మరియు సురక్షిత కమిటీ అభిప్రాయం మరియు పరిశ్రమలోని ఉత్తమ విధానాలను ఉపయోగించి EHS పనితీరును పర్యవేక్షించడం.
- మా EHS పనితీరు ఫలితాలను, దిద్దుబాటు చర్యలు మరియు నివారక చర్యలను ఉద్యోగులకు, వినియోగదారులకు మరియు ఇతర వాటాదారులకు తెలియజేయడం.
- పరిశ్రమలో అగ్రగామి ప్రదర్శనను కొనసాగించేలా మా EHS ప్రోగ్రాము మరియు ప్రక్రియలను నిరంతరం మెరుగుపరుస్తూ ఉండటం.

## II. పనిస్థలంలో ఆల్కహాల్ మరియు మాదక ద్రవ్యాలు

ఆల్కహాల్ లేదా ఇతర మాదక ద్రవ్యాల దుర్వినియోగం మా ఉద్యోగులు మరియు BrandSafway కు పని స్థలంలో ఉత్పాదకత నష్టం, ప్రమాదాలు, గైర్హాజరీ, ఆలస్యంగా రావడం మరియు విభేదాలతో సహా మానవీయత మరియు వ్యక్తులకు, వారి కుటుంబాలకు మరియు సమాజానికయ్యే ఆరోగ్య ఖర్చుల పరంగా పరిగణించదగ్గ సమస్యగా ఉంటుంది.

మేము పదార్థ దూషణ రహిత సురక్షిత పని వాతావరణాన్ని అందించడానికి కట్టుబడి ఉన్నాం. ఉద్యోగులు వారి విధులను, వారిపై ఏవిధమైన అనుమతించబడని మాదకద్రవ్యాలు లేదా ఆల్కహాల్ ప్రభావాలకు లోనుకాకుండా నిర్వర్తించగలగడానికి సంపూర్ణ ఆరోగ్యంతో పనికి రావాలి. సంస్థలో ఉన్న సమయాల్లో, BrandSafway ఆవరణంలో లేదా వినియోగదారుల ప్రాంతాలలో అనుమతించబడని మాదకద్రవ్యాలు లేదా ఆల్కహాల్‌ను ఉపయోగించడం, కలిగి ఉండటం లేదా పంచడం నిషిద్ధం. చట్ట వ్యతిరేక కార్యకలాపాలను BrandSafway యాజమాన్యం సంబంధిత అధికారులకు తెలియజేస్తుంది. ఉద్యోగులు తీసుకునే ఏదైనా ప్రిస్క్రిప్షన్‌తో కూడిన మందు, ఏ విధంగానూ వారి విధుల నిర్వహణలో జోక్యం కలిగి ఉండకుండా లేదా ప్రభావం చూపకుండా వారు జాగ్రత్త వహించాలి.

అదనంగా, ప్రకటిత, అప్రకటిత లేదా యాధృచ్ఛిక మాదక ద్రవ్య మరియు/లేదా ఆల్కహాల్ పరీక్షలు చేసినప్పుడు, అవి చట్టపరంగా అనుమతించబడిన చోట్ల వాటిని చేయించుకోవాల్సిందిగా ఉద్యోగులు అభ్యర్థించబడుతున్నారు. న్యాయ వ్యతిరేకమైన లేదా చట్టవిరుద్ధమైన మాదకద్రవ్యాలు లేదా అల్కహాల్ ఉపయోగించినట్లు నిర్ధారించబడితే, సస్పెండ్ కావడం మరియు ఉద్యోగం నుండి తొలగించబడటం వంటివే కాకుండా ఇంకా ఎటువంటి క్రమశిక్షణ చర్యలనైనా BrandSafway తీసుకోవచ్చు.

## III. పర్యావరణాన్ని సంరక్షించుట

BrandSafway యొక్క ఉత్పత్తులు, సేవలు, రవాణా మరియు వ్యర్థాల నిర్వహణ చర్యలు పర్యావరణ పరిరక్షణ మరియు నిర్వహణకు వర్తించే పర్యావరణ పరిరక్షణ విధానాలను మరియు స్థానిక చట్టాలకు ఎప్పటికప్పుడు తగినవిధంగా ఉండేలా చూడటానికి తగిన అన్ని చర్యలు తీసుకోవడానికి మేము కట్టుబడి ఉన్నాం. ఇందులో BrandSafway పర్యావరణ నియంత్రణల కార్యక్రమాల నిర్వహణకు అర్హత కల సిబ్బందిని కేటాయించడం, తగిన ప్రమాణాలను వృద్ధి చేయడానికి ప్రభుత్వం మరియు పారిశ్రామిక వర్గాలకు సహకారం అందించడం కలుషితాల విడుదలను తగ్గించడానికి లేదా నిర్మూలించడానికి మా నిర్వహణ సదుపాయాలను యాజమాన్యం చేసుకోవడం, సంబంధిత పర్యావరణ నియంత్రణ విషయాల గురించి ఉద్యోగులకు మరియు సమాజంలో నివసించేవారికి తెలియజేయడం, పేరున్న వ్యర్థపదార్థాల పారవేత కాంట్రాక్టర్లతో మాత్రమే వ్యవహరించడం, మరియు అన్ని వర్తించే చట్టాలు మరియు నిబంధనలకు అనుగుణంగా ఉండటం ఉన్నాయి. పర్యావరణ పరిరక్షణకు సంబంధించి వర్తించే అన్ని చట్టాలు, నియమ నిబంధనలు తగినవిధంగా నడుచుకోవాలని ఉద్యోగుల విషయంలో ఆశించబడుతుంది.

కొన్ని న్యాయపరిధుల్లో, పర్యావరణానికి హాని కలిగించే కృత్యాలకు కొన్ని వాస్తవ జరిమానాలు విధించబడతాయి. ఇవి BrandSafwayకు మరియు అందులో జోక్యం కలిగి ఉన్న ఉద్యోగులకు వర్తిస్తాయి.







# ప్రజలకు వెల్లడిచేసేవి

ఆర్థిక పనితీరుకు సంబంధించిన సమాచారం, మెటీరియల్ కాంట్రాక్టులు, మరియు పెట్టుబడిదారులకు ముఖ్యమైన ఇతర సమాచారం, రెగ్యులేటర్లు మరియు సాధారణ ప్రజానీకం వంటి BrandSafway సమాచారం యొక్క అన్ని వెల్లడులు ఖచ్చితమైనవిగా మరియు వర్తించే చట్టాలు మరియు నిబంధనలకు పూర్తిగా తగినట్లుగా చూడటానికి. అట్టి అన్ని వెల్లడింపులు ప్రత్యేకంగా సంస్థాపించబడిన ఛానెళ్ళ ద్వారా మాత్రమే చేయబడాలి. అలా చేయడానికి ప్రత్యేక అనుమతిని కలిగి ఉంటేనే తప్ప, ఈ నియమావళి వర్తించే BrandSafway ఉద్యోగులు మరియు/లేదా తృతీయ పక్షాల వారు, BrandSafway వ్యవహారాలను సెక్యూరిటీస్ అనలిస్ట్‌లు, ప్రెస్ మరియు ఇతర మీడియా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు మరియు ఇతర వెలుపలి వ్యక్తులతో చర్చించడం నిషేధించబడింది.

### I. ప్రెస్ విచారణలు మరియు మీడియా సంబంధాలు

గోప్యనీయమైన లేదా సున్నితమైన సమాచారాన్ని అనాలోచితంగా వెల్లడి చేయకుండా నియంత్రించడానికి మీడియా నుండి వచ్చే అన్ని ప్రశ్నలకు స్పందించడానికి కార్పోరేట్ స్పోక్స్‌పర్సన్ ఉంటారు.  మీడియా నుండి వచ్చే అన్ని ప్రశ్నలను ఉద్యోగులు BrandSafway యొక్క వైస్ ప్రెసిడెంట్ ఆఫ్ కమ్యూనికేషన్స్ అండ్ బ్రాండింగ్‌కు మళ్ళించాలి. ఉద్యోగులు, వారు ప్రత్యేక అనుమతిని కలిగి ఉంటేనే తప్ప BrandSafway విషయాలను ఎప్పుడూ జాతీయ లేదా స్థానిక మీడియాతో చర్చించకూడదు.

### II. ప్రభుత్వ విచారణలు మరియు దర్యాప్తులు

ఉద్యోగులందరూ ప్రభుత్వ మరియు క్వాసి-ప్రభుత్వ దర్యాప్తు ప్రాధికార సంస్థలు లేదా ఏజన్సీలు చేసే న్యాయపరమైన అభ్యర్థనలకు సహకరించడం మా విధానంగా ఉంది. అట్టి అధికారులతో ఉద్యోగులు ఎల్లప్పుడు నిజాయితీ మరియు సత్యప్రవర్తనతో వ్యవహరించాలి మరియు అట్టి విచారణలు లేదా దర్యాప్తులను న్యాయ విభాగం యొక్క సభ్యునికి వెంటనే తెలియజేయాలి.  ఒక సమాచారం కోసం ఒక ప్రభుత్వ ఏజన్సీ చేసిన అభ్యర్థనను నెరవేర్చడంలో మీ కర్తవ్య పరిధి పట్ల మీకు సరియైన అవగాహన లేకపోతే మీరు BrandSafway చీఫ్ కంప్లయన్స్ ఆఫీసర్ లేదా న్యాయ విభాగం నుండి మార్గదర్శకం కోరాలి.

# మాఫీలు మరియు ముగింపు

### మాఫీలు

ఈ నియమావళి యొక్క మాఫీలు సాధారణంగా మంజూరు చేయబడవు. మాఫీల విషయంలో వ్రాతపూర్వక అభ్యర్థనలను ఉద్యోగులు చీఫ్ కంప్లయన్స్ ఆఫీసర్‌కు సమర్పించవచ్చు.

### ముగింపు

ప్రతి సందర్భంలో తగిన ప్రవర్తన విధానాన్ని మూల్యీకరించడం సులభమూ కాదు, యాంత్రికమూ కాదు. ఈ నియమావళి అస్పష్టత ఉండే దగ్గర లేదా ప్రశ్నలు తల్లెత్తే అవకాశం ఉన్న ప్రతి పరిస్థితినీ పరిష్కరించాలనే ఉద్దేశాన్ని కలిగి లేదు. అట్టి పరిస్థితులను చురుగ్గా మా వద్దకు తీసుకురావడానికి, మంచి నిర్ణయాలను అభ్యాసం చేయడానికి, పూర్తి సమాచారం పొందడానికి మరియు ఏవైనా అనుమానిత ఉల్లంఘనలను వెంటనే నివేదించడానికి ప్రతి ఉద్యోగినీ ప్రోత్సహిస్తున్నాము. ఈ నియమావళిలో ఉన్న మార్గదర్శకాలను అనుసరించినంత మాత్రాన న్యాయ ప్రవర్తన మరియు నైతిక ప్రవర్తన విషయంలో మేము కష్టపడి  సాధించిన పేరును కొనసాగిస్తూ వృద్ధిని సాధించగలము.





Brand Industrial Services, Inc.
1325 Cobb International Dr., Ste A-1 | Kennesaw, GA USA 30152
BrandSafway.com

©2020 Brand Industrial Services, Inc. సర్వ హక్కులు సురక్షితం.